www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 20 ఏప్రిల్ 2024 | 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

సందడిగా నామినేషన్లు

- రెండో రోజు కడప పార్లమెంట్‌కు రెండు, రాజంపేటకు మూడు
- అసెంబ్లీ స్థానాలకు 23 నామినేషన్లు దాఖలు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/యంత్రాంగం

సార్వత్రిక ఎన్నికల నామినేషన్ల ఘట్టంలో రెండవ రోజైన శుక్రవారం కడప, రాజంపేట పార్లమెంట్ స్థానాలకు ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. కడప పార్లమెంట్ స్థానానికి వైసిపి తరుపున వైఎస్.అవినాష్‌రెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా కాకర్ల షణ్ముఖరెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ స్థానానికి మూడు నామినేషన్లు దాఖలు చేశారు. వైసిపి అభ్యర్థి పి.వెంకటమిథున్‌రెడ్డి తరుపున రాయలసీమ మైనార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ షరీఫ్‌ఫకృద్దీన్, రాయచోటి మున్సిపల్ చైర్మన్ షేక్ ఫయాజ్ బాషా, మైనార్టీ నాయకులు షేక్ ముభాషర్ అహ్మద్, అబ్దుల్ ముజీబ్, షేక్ హబీబ్‌బాషా నామినేషన్ దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా రైల్వే కోడూరు మండలం ఓబనపల్లికి చెందిన ఓబయ్య నాయుడు, ప్రజాదేశం పార్టీ తరుపున పీలేరు నియోజకవర్గం కలకడ మండలానికి చెందిన ఆసాది వెంకటాద్రి నామినేషన్ దాఖలు చేశారు. వైఎస్ఆర్ జిల్లా కడప అసెంబ్లీకి కాంగ్రెస్ తరపున సలావుద్దీన్, ఇండిపెండెంట్‌గా కోనేటి హరివెంకటరమణ నామినేషన్ దాఖలు చేశారు. ప్రొద్దుటూరు అసెంబ్లీకి టిడిపి అభ్యర్థి వరదరాజులరెడ్డి, నంద్యాల కొండారెడ్డి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా వెంకట ప్రసాద్‌రెడ్డి, భరోసా పార్టీ తరుపున కొత్తపల్లి చింతల శోభన్‌బాబు, జమ్మలమడుగులో బిజెపి అభ్యర్థి ఆదినారాయణరెడ్డి తరుపున, వైసిపి అభ్యర్థి సుధీర్‌రెడ్డి తరుపున ఒకటి, మరొకటి వైసిపి తరుపున మూలే క్రాంతిప్రియ, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక అభ్యర్థి రామదాస్ నామినేషన్లు దాఖలు చేశారు. అన్నమయ్య జిల్లాలో రాయచోటి అభ్యర్థులుగా టిడిపి తరుపున రాంప్రసాద్‌రెడ్డి, కాంగ్రెస్ తరుపున అల్లాబకాష్, మదనపల్లి అభ్యర్థులుగా టిడిపి తరుపున షాజహాన్ బాషా, ఇండిపెండెంట్‌గా ఎం.భాస్కర్, పీలేరులో టిడిపి తరుపున నల్లారి అమరనాథరెడ్డి, రైల్వేకోడూరు అభ్యర్థులుగా జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, కాంగ్రెస్ అభ్యర్థిగా గోశాల శ్రీదేవి నామినేషన్ దాఖలు చేశారు. తంబళ్లపల్లె టిడిపి అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి దాసరపల్లి జయచంద్రారెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.

నామినేషన్ దాఖలు చేస్తున్న రాయచోటి కాంగ్రెస్ అభ్యర్థి అల్లాబకాష్

నామినేషన్ దాఖలు చేస్తున్న కడప ఎంపీ అభ్యర్థి వైఎస్.అవినాష్‌రెడ్డి

నామినేషన్ దాఖలు చేస్తున్న రాయచోటి టిడిపి అభ్యర్థి 'మండిపల్లి'

అవినాష్‌రెడ్డిపై కేసులు : 15.03.2019 పులివెందుల 2లో

జయచంద్రారెడ్డి నామినేషన్‌లో ఉద్రిక్తత

- పోలీసులపై రాళ్లు రువ్విన టిడిపి శ్రేణులు
- ట్రైనీ డిఎస్‌పికి గాయాలు

2లో

నేడు వైఎస్.షర్మిల నామినేషన్

-కడపలో భారీ ర్యాలీ, బహిరంగ సభ

2లో

నేటి నుంచి వైవీయూ డిగ్రీ పరీక్షలు

- 57 కేంద్రాలలో 31,830 మంది విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం

2లో

8లో

ఎపిజిఎల్ఐ సమస్యలను పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతనాల నుంచి మినహాయింపు ద్వారా ఆంధ్రప్రదేశ్ జీవిత బీమా సంస్థకు జమ చేస్తున్న సొమ్ములకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు కడప జిల్లా ప్రభుత్వ బీమా సహాయ సంచాలకులను కోరారు. శుక్రవారం ఎపి జిఎల్ఐ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఇందిరా దేవిని కలిసి జీవిత బీమాలోని సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రతినెలా తమ జీతం నుంచి బీమా సొమ్మును మినహాయిస్తున్నప్పటికీ వాటిని జమ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం చేయడం వల్ల చాలామందికి మిస్సింగ్ క్రెడిట్స్ ఏర్పడ్డాయని తెలిపారు. ప్రస్తుతం వాటిని జమ చేయడానికి గతంలో పనిచేసిన ప్రదేశాల నుంచి టోకెన్ నంబర్లు తీసుకుని రావాలని చెబుతుండడంతో గత కాలం నాటి రికార్డులు అందుబాటులో లేక చాలామంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. బీమా కార్యాలయం వారే కావాల్సిన సమాచారాన్ని ట్రెజరీల ద్వారా తెప్పించుకుని మిస్సింగ్ క్రెడిట్స్‌ను జమ చేయాలని పేర్కొన్నారు. ఎపిజిఎల్ఐ బాండ్‌లకు సంబంధించి ప్రస్తుతం ఆన్లైన్ ద్వారా వస్తున్న వాటిలో ఎక్కువ తప్పిదాలు ఉన్నాయని, నామిని పేర్లు లేకుండా వస్తున్నాయని, వాటిని సవరించి ఇవ్వాలని కోరారు. 2023 జూన్ నుంచి పార్ట్ ఫైనల్ రుణాలకు సంబంధించిన మొత్తం జమ కాలేదని తెలిపారు. అదనపు బాండ్ల కోసం దరఖాస్తులు అలాగే పెండింగ్‌లో ఉన్నాయని వీటన్నింటిని వెంటనే పరిష్కరించే 2లో

సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

సందడిగా నామినేషన్లు..

(మొదటిపేజీ తరువాయి) పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 84 2019 ఎఫ్ఐఆర్ నమోదు, ఎస్‌సి నెంబర్ 1, 2023 ప్రిన్సిపల్ స్పెషల్ సెషన్స్ జడ్జ్ ఫర్ సిబిఐ కేసు నాంపల్లి, హైదరాబాద్ తెలంగాణ. సెక్షన్ (ఎస్) ఆఫ్ కన్‌సెర్న్డ్ యాక్ట్స్ కోడ్ అండర్ సెక్షన్ 120–బి, ఆర్‌డబ్ల్యు 302, 201 ఐపిసి, అండర్ సెక్షన్ సెక్షన్ 341,188, ఆర్‌డబ్ల్యు 34 ఐపిసి, బ్రీఫ్ డిస్క్రిప్షన్ ఆఫ్ అఫెన్స్ సెక్షన్ 120బి, ఐపిసి–పనిష్‌మెంట్ ఫర్ క్రిమినల్ కాన్స్పిరేసీ, సెక్షన్ 302, సెక్షన్ 201, సెక్షన్ 341,సెక్షన్ 188, సెక్షన్ 34 ఐపిసి యాక్ట్, మరో మూడు కేసులు నాట్ అప్లికేబుల్‌గా పేర్కొ నడమైంది. ఏ కేసులోనూ అపరాధిగా పరిగణించబడలేదని పేర్కొన్నారు.

ఆస్తుల వివరాలు..: వైఎస్ అవినాష్‌రెడ్డి ఖాతాలో రూ.14,36,200 నగదు, సతీమణి వైఎస్ సమత పేరుతో రూ.8,06,500 ఉన్నట్లు చూపించారు. రూ.1,21,61,827 బ్యాంకు డిపాజిట్స్, ఎఫ్‌డిఆర్ డిపాజిట్స్, సేవింగ్స్‌గా చూపించారు. ఎల్ఐసి, మాక్స్‌లైఫ్ ఇన్సూరెన్స్, ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల విలువ కలిగిన రూ.75, 84,820 ఉన్నట్లు పేర్కొన్నారు. వ్యక్తిగత రుణాల కింద రూ.1,53,39,075 చూపించారు. మోటార్ వెహికల్ కింద రూ.32,75,245 విలువ కలిగిన ఇన్నోవా వాహనాన్ని కలిగి ఉన్నట్లు చూపించారు. జువెలరీ కింద 355 గ్రాముల బంగారు విలువ రూ.23,11,000 వెరసి మొత్తం 1,92,69, 577 ఉన్నట్లు చూపించారు. ఆయన సతీమణి 1310 గ్రాముల బంగారు విలువ వెరసి రూ.5,31,77,559 కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. ఐదు సర్వే నెంబర్లలో ఉన్న భూముల విలువను పరిశీలిస్తే రూ.49, 39,100 విలువ కలిగినవిగా పేర్కొన్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.9,41,29,900 విలువ కలిగి ఉన్నట్లు చూపించారు. రూ.11,89,25,015 నాన్ అగ్రికల్చర్ భూముల విలువ కలిగి ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.11,98,70,455 కలిగినవని పేర్కొ న్నారు. ఆయన సతీమణి పేరున నాన్‌అగ్రికల్చర్ భూముల విలువ రూ.75,26,100 కలిగి ఉన్నట్లు చూపించారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.1,97, 46,383 కలిగి ఉన్నట్లు చూపించారు. నివాసగృహ సముదాయాల విలువ రూ.144,49,000 చూపించారు. ఆయన సతీమణి పేరున ఉన్న నివాస సముదాయాల విలువ రూ.95,05,400 చూపించారు. భూముల అభివృద్ధి, నిర్మాణాల కింద రూ.1,82,36,000 చూపించారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.4,11,19,000 ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం రూ.25, 51,19,355 చూపించారు. పలు బ్యాంకుల్లో చెల్లించాల్సిన రుణాలు రూ.1,48,78,913 ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఫైనాన్సియల్ ఇన్సిట్యూషన్స్, బ్యాంకుల రుణాల కింద రూ.9,13,00,000 ఉన్నట్లు చూపించారు. రుణాల మొత్తం విలువ పరిశీలిస్తే రూ.10, 61,78,913 ఆయన సతీమణి పేరున రూ.94,65,000 విలువ కలిగి ఉన్నట్లు పేర్కొన్నారు. **చర ఆస్తులు:** రూ.1,92,69,57, ఆయన సతీమణి చరఆస్తుల కింద రూ.5,31,77,559, డిపెండెంట్ పేరున రూ.33, 33,574 చూపించారు. **స్థిర ఆస్తులు :** రూ.7.98,82,000, ఆయన సతీమణి పేరున రూ.1,87,11,000 విలువ కలిగి ఉన్నట్లు అఫిడవిట్‌లో చూపించారు.

నేడు వైఎస్.షర్మిల నామినేషన్

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.షర్మిల ఈనెల 29న ఉదయం 11 :10 గంటలకు కడప పార్లమెంటు స్థానానికి నామినేషన్ వేయనున్నారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం కడప నగరంలో ఉదయం 11:45 గంటలకు భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఉదయం 8:00 గంటలకు ఇడుపులపాయ నుంచి బయలుదేరి 8:45 గంటలకు వైఎస్ఆర్ సర్కిల్ మీదుగా కడప చేరుకుంటారు. ఉదయం 9:15 గంటలకు ఐటిఐ సర్కిల్ నుంచి ర్యాలీ ప్రారంభమవుతుంది. 9:40 గంటలకు ర్యాలీ సంధ్యా సర్కిల్ చేరుకుంటుంది. సంధ్యా సర్కిల్ మీదుగా ర్యాలీ సాగుతూ ఉదయం 10 గంటలకు కోటిరెడ్డి సర్కిల్ మీదుగా సాగి 10 :30 గంటలకు అంబేద్కర్ సర్కిల్ చేరుకుంటుంది. అక్కడి నుండి ర్యాలీ ఉదయం 11 గంటలకు డిసిసి కార్యాలయం వద్ద ముగుస్తుంది. తరువాత ఉదయం 11.10 గంటలకు నామినేషన్ దాఖలు చేస్తారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం నగరంలో భారీ బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

జయచంద్రారెడ్డి నామినేషన్‌లో ఉద్రిక్తత

ప్రజాశక్తి - తంబళ్లపల్లి

ఘర్షణ పడుతున్న పోలీసులు, టిడిపి కార్యకర్తలు

ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి దాసరపల్లి జయచంద్రారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పరసతోపు నుంచి టిడిపి, జనసేన నాయకులు అభ్యర్థి జయచంద్రరెడ్డి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వందలాది వాహనాలలో ఊరేగింపుగా తంబళ్లపల్లెకు వాహనాల్లో తరలి వచ్చారు. ఎన్నికల నిబంధనల మేరకు పోలీసులు ఇఆర్‌ఒకు ఆఫీసుకు 100 మీటర్ల దూరంలో వారిని నిలుపుదల చేశారు. అభ్యర్థి మరో నలుగురికి మాత్రమే అనుమతించారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా దాసరిపల్లి జయచంద్రారెడ్డి మొదట మధ్యాహ్నం 2.20 గంటలకు నామినేషన్ దాఖలు చేయగా ఆయన సతీమణి దాసరిపల్లి కల్పన తెలుగుదేశం పార్టీ డమ్మీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఇదీలా ఉండగా టిడిపి నాయకులు కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుక్సున్నారు. అనంతరం టిడిపి శ్రేణులు 'పోలీసులు డౌన్‌డౌన్..పోలీసుల జూదం నశించాలి' అంటూ నినాదాలు చేశారు. ఇఆర్ఒ కార్యాలయం వరకు వెళ్లాలని పట్టుబట్టారు. గురువారం ద్వారక నాథ్‌రెడ్డి అనుచరులు కార్యాలయంలోకి వెళ్తే పట్టించుకోని పోలీసులు తమను అడ్డుకో వడం ఏమిటని ప్రశ్నించారు. టిడిపి కార్యకర్తలను అనుమకతించకపోవంతో వారు తీవ్ర ఆగ్రహంతో రెచ్చి పోయారు. బారికేడ్లను తోయడానికి ప్రయత్నించారు. ఆగ్రహించిన పోలీసులు లాఠీఛార్జి చేసి చెదరగొట్టారు. సహనం కోల్పోయిన కార్యకర్తలు పోలీసులపై రాళ్లు విసిరారు. ఈ సంఘటనలో ఒక రాయి ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్ తలకు స్వల గాయమైంది. పోలీసులు, టిడిపి కార్యకర్తల మధ్య తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. విషయం తెలుసుకున్న నాయకులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సంఘటనపై రాళ్లు రువ్విన వారిని గుర్తించి కేసు నమో దు చేస్తామని మదనపల్లి డిఎస్‌పి తెలిపారు.

క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి : జడ్జి

వసతి గృహంలో వంటను పరిశీలిస్తున్న జడ్జి

ప్రజాశక్తి - కడప

క్రమశిక్షణతో విద్యను అభ్యసించి చదివిన సంస్థకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ ఎస్ బాబా ఫక్రుద్దీన్ సూచించారు. పిల్లల విద్యా, ఆరోగ్యం విషయం పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అక్కడి సిబ్బందికి సూచించారు. శుక్రవారం కడప పట్టణం మరియాపురంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కళాశాల బాలికల వసతి గృహం–2ను జడ్జి సందర్శించారు. అక్కడ ఉన్న పిల్లలతో స్వయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వంటగదులను, వసతి గదులను పరిశీలించారు. మధ్యాహ్న సమయంలో వారికి అందుతున్న భోజనం సదుపాయాలను ఆరా తీశారు. పిల్లలు ఏచే తరగతులను అభ్యసిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు, క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి, చదివిన సంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకుని రావాలి అని చెప్పారు. ఇన్‌స్టాగ్రామ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, భారత రాజ్యాంగం, మానవ అక్రమ రవాణా, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. తర్వాత రిజిస్టర్లను పరిశీలించారు. పిల్లల విద్యా , ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అన్నారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పి.మంజుల, సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

అందరికీ ఆమోదయోగ్యమైన మేనిఫెస్టో : టిడిపి

ప్రజాశక్తి - కడప అర్బన్

మేనిఫెస్టోను విడుదలచేస్తున్న టిడిపి అభ్యర్థి మాధవి

'నా భరోసా' పేరుతో టిడిపి కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి నియోజకవర్గ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. శుక్రవారం రాజరాజేశ్వరి కల్యాణ మండపంలో మేనిఫెస్టో విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, మాధవి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. నాణ్యమైన కొత్త రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. స్వచ్ఛ, స్మార్ట్ కడప కృషి చేస్తామని చెప్పారు. అందరికీ అందుబాటులో వైద్యం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పేదలకు సొంత ఖర్చుతో రూ .5లక్షల ప్రమాద బీమా కల్పిస్తామని చెప్పారు. బుగ్గ వంక పునరుద్ధరిస్తామని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. తోపుడుబండ్ల వ్యాపారులకు అండగా ఉంటామని చెప్పారు. ముస్లిం క్రిస్టియన్లకు చేయూత అందజేస్తామన్నారు.. మహిళా దర్బార్ ద్వారా వారికి అండగా నిలుస్తామని అన్నారు. అసాంఘిక శక్తుల నుంచి కడపకు విముక్తి కలిగిస్తామని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి టిడిపి ఎండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, దుర్గాప్రసాద్, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాజంపేట ఎన్నికల పరిశీలకులుగా దుర్గాప్రసాద్

ప్రజాశక్తి- కడప అర్బన్

రాజంపేట ఎన్నికల పరిశీ లకులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుధా దుర్గా ప్రసాద్‌ను అధిష్టానం నియమించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిష్టానం నిర్ణయం శిరోధార్యంగా పనిచే స్తానని తెలిపారు. రాజంపేటలో టిడిపి ఘన విజయం తథ్యమని చెప్పారు. టిడిపిలో బలిజ లకు సముచిత స్థానం కల్పించారని పేర్కొ న్నారు. కడప జిల్లాలో అన్నీ స్థానాల్లో టిడిపి గెలుప ునకు కృషి చేస్తామని చెప్పారు. రాజంపేట నియోజకవర్గంలో సుబ్రహ్మణ్యం భారీ మెజారిటీ తో గెలుపు సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు అలోచించి ఓటు వేయాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్ చంద్రబాబుతోనే సాధ్యమని తెలిపారు. అభివృద్ధి అంటే చంద్రబాబు, ప్రశ్నించే గొంతుక పవన్ అన్నారు. రాష్ట్రంలో మహా కూటమి ప్రభంజనాన్ని ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. అసంతృప్తి నాయకులతో కలిసి మాట్లాడి పార్టీ గెలుపుకు సహకారం ఇవ్వాలని కోరారు.

ఎపిజిఎల్ఎ సమస్యలను..

(మొదటిపేజీ తరువాయి) విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అదనపు బాండ్ల విషయంలో పెంచిన సొ మ్ముకు బాండ్లు రావాల్సి ఉండగా తక్కువ సొమ్ములకు మాత్రమే మంజూరు చేశారని అటువంటి వాటిని పరిశీలించి లోపాలను సరిచేయాలని కోరారు. సూపరింటెండెంట్ ఇందిరా దేవి స్పందిస్తూపై సమస్యల పరి ష్కారానికై రాష్ట్ర అధికారులతో మాట్లాడతామని, మిస్సింగ్ క్రెడిట్ కు సంబంధించిన పాత టోకెన్ నంబర్లు అందుబాటులో లేనివారు టోకెన్ నంబర్ వేయకపోయినా ఇబ్బంది లేదని, గతంలో పనిచేసిన పాఠశాల వివరాలు తెలియజేస్తూ డిడిఒల సంతకం అవసరం లేకుండా వ్యక్తిగతంగా మిస్సింగ్ క్రెడిట్ ఫారాలు జిల్లా బీమా శాఖ కార్యాలయంలో అందచేస్తే సరిపోతుందని తెలిపారు. 2023 జూన్ నుంచి ఎపిజిఎల్ఐ కార్యాలయంలో ఇచ్చిన అన్ని రకాల అప్లికేషన్లు కట్టలు కట్టి ఉంచామని పేర్కొన్నారు. రాష్ట్ర అధికారులు వాటిపైన తగు చర్యలు తీసుకోమన్నప్పుడు వాటిని పరిశీలిస్తామని చెప్పారు. అయితే ఆన్‌లైన్ ద్వారా కూడా వాటిని సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్ సమస్యల పరిష్కారానికి మరొక నెల సమయం పడుతుందని పేర్కొన్నారు. ఉత్తర ప్రత్యుత్తరాలు అన్ని కూడా ఆన్‌లైన్ ద్వారా డిడిఒ ఆధ్వర్యంలో నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ నరసింహారావు, కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహ్మద్ చెన్నూరు మండల అధ్యక్షులు నాగిరెడ్డి, కమలాపురం మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గని, నాయకులు మోహన్, ఎపిజిఎల్ఐ సిబ్బంది సుబ్రహ్మణ్యం రెడ్డి, జానకి, పార్థసారథి రెడ్డి, సుదీప్ కుమార్, మంజుల, అరుణ, ప్రసాద్ పాల్గొన్నారు.

నేటి నుంచి వైవీయూ డిగ్రీ పరీక్షలు

- 57 కేంద్రాలలో 31,830 మంది విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం

కడప అర్బన్ : యోగి వేమన యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాల1, 2,4,6 సెమిస్టర్ల విద్యార్థులకు ఈనెల 20 నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్. ఈశ్వర్ రెడ్డి తెలిపారు. మొదటి సెమిస్టర్ (2023–24)బ్యాచ్, 2వ సెమిస్టర్ (2016–17), (2020–21), (2023–24) బ్యాచ్‌లు, నాలుగవ సెమిస్టర్ (2016–17), (2023–24),6వ సెమిస్టర్ (2016–17) బ్యాచ్‌లకు పరీక్షలు ఉంటాయన్నారు. జిల్లాలోని 57 పరీక్షా కేంద్రాలలో 31,830 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. విశ్వవి ద్యాలయ ఉపకు లపతి ఆచార్య చింతా సుధాకర్, కులసచివులు ఆచార్య వైపి వెంకట సుబ్బయ్య మార్గదర్శకంలో పరీక్షలు కట్టు దిట్టంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. నిర్ణీత తేదీలలో ఉదయం 9 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు పరీక్షలు మొదల వుతాయని పేర్కొన్నారు. పరీక్షల పర్యవేక్షణకు ప్రతి కేంద్రానికి అబ్జర్వర్ ఉంటారని, స్క్వాడ్ బృందాలు, హై పవర్ కమిటీ ఆకస్మికంగా తనిఖీలు చేస్తాయన్నారు. కళాశాల యాజమాన్యాలు ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

అగ్నిమాపక వారోత్సవాలు

కడప అర్బన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీశ్రీ హెూలీ స్టిక్ హాస్పిటల్, ప్రైమ్ హాస్పిటల్స్ లో మాకు డ్రిల్ నిర్వహించారు. యోగి వేమన యూనివర్సిటీ సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి, సిబ్బంది ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఆయా హాస్పిటల్ యాజమాన్యాలు, యూనివర్సిటీ ప్రిన్సిపల్ రఘునాథ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ సెక్రటరీ పాల్గొన్నారు.

అటకెక్కిన ఉద్యానవనాల నిర్మాణం

- ఐదేళ్లు పూర్తయినా ఊసెత్తని అధికారగణం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

స్థానిక పట్టణంలో ఉద్యానవనాల నిర్మాణ పనులు అటకెక్కాయి. 2019 ఎన్నికలు అయిన వెంటనే రెండు ఉద్యానవనాల నిర్మాణం చేసేందుకు పేర్లతో కూడిన ఆర్డర్ కాపీ ఇచ్చారు. నిర్మాణ పనులను దక్కించుకున్న గుత్తేదారుల నిర్లక్ష్యం వలన ఉద్యానవనాల నిర్మాణం ముందుకు సాగలేదు. టమోటా మార్కెట్ వద్ద, పోలీస్ స్టేషన్ సమీపంలోని వినాయక గుడి వద్ద ఉద్యానవనాలు నిర్మించేందుకు గత కమిషనర్ వెంకట్రామయ్య కృషి చేశారు. ఆయన బదిలీపై వెళ్లిపోవడంతో ఉద్యానవన నిర్మాణ పనులు మరుగున పడిపోయాయి. పోలీసు నివాస గృహ సముదాయం, బిసికాలనీలోని తాగునీటి ట్యాంకు, రంగ సముద్రం రోడ్డులోని ఆదిత్య డిగ్రీ కళాశాల, బెంగళూరు రోడ్డులోని హిందూ శ్మశాన వాటిక ఎదురుగా ఉన్న ఖాళీ స్థలాల్లో చిన్నతరహాలో ఉద్యాన వనాలను అభివృద్ధి చేయాలని గతంలో అధికారులు ప్రతిపాదించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ. 35 లక్షల విలువైన పనులను చేపట్టాలని ప్రణాళికను సిద్ధం చేసుకున్నారు. పచ్చదనాన్ని పెంచడంతోపాటు చిన్నారులు ఆడుకునేందుకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడం, కూర్చునేందుకు బల్లలు వేయించడం వంటి పనులను ఎంపిక చేశారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న ప్రదేశాలలో మొక్కల పెంపకాన్ని చేపట్టాలని సంకల్పించారు. ఈ పనులు

వినాయకుని గుడి వద్ద నిరుపయోగంగా ఉన్న స్థలం

చేపట్టడానికి నిధులు మంజూరు కాకపోవడంతో ఈ వ్యవహారం క్రమంగా తెరమరుగైపోతోంది. వేసవి కాలంలో ఈ విషయం అందరికీ గుర్తుకు వస్తుండగా ఎండలు తగ్గగానే మర్చి పోతున్నారు. మరోవైపు ఈ విషయాన్ని ప్రశ్నించడానికి నగర పంచాయతీకి పాలక వర్గం లేకపోవడం ప్రధాన లోపంగా కనింస్తోంది. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఏకైక నగర పంచాయతీగా ఉన్న బి.కొత్తకోట జనాభా ఇప్పటికే 40 వేలు దాటిపోయి, శివారు ప్రాంతాలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. విద్యాసంస్థలు పెరుగుతున్నాయి. ఇలాంటి పట్టణంలో ఉద్యానవనాల ప్రగ తిపై అధికారులు దృష్టి సాధించాలని నగర పంచాయతీ ప్రముఖులు, ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

మాట్లాడుతున్న హెచ్ఎం హేమలత

నృత్యాన్ని ప్రదర్శిస్తున్న విద్యార్థినిలు

ప్రజాశక్తి- రామసముద్రం

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని ఎంపిడిఒ నారాయణస్వామి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని టిటిడి కల్యాణ మండపంలో శుక్రవారం తూర్పు ప్రాథమిక పాఠశాల 92వ వార్షికోత్సవ వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు హేమలత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఒ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధ విని బాగా చదువుకోవాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు క్రమశిక్షణ కలిగి తల్లిదండ్రులకు పాఠ శాలకు మంచి పేరు తేవాలని తెలిపారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ తమ పాఠశాల ప్రయివేట్ పాఠశాలకు ధీటుగా అన్ని రంగాల్లో విద్యార్థులు ముందంజలో ఉన్నారని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో చక్కని విద్యా బోధన సిబ్బంది ఉండటంతో తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పిం చడానికి తల్లి దండ్రులు మక్కువ చూపుతున్నారని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అమ్మవారి అలంకరణలో విద్యార్థినిలు నృత్యం చూపరులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఇఒ హేమలత, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ ముని స్వామి నాయక్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామర్థ్యాలను పెంపొందించుకోవాలి : ఆర్‌జెడి

ప్రజాశక్తి -కడప అర్బన్

విద్యార్థులు చదువుతోపాటు వివిధ సామర్థ్యాలను పెంపొందించుకోవాలని పాఠశాల ప్రాంతీయ సంచాలకులు జోన్-4 ఎద్దుల రాఘవరెడ్డి సూచించారు. శుక్రవారం కడప నగరంలోని కేంద్రీయ విద్యాలయం లో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రేరణ కార్యక్రమంలో విద్యార్థులకు ఎస్సే రైటింగ్, స్టోరీ, డ్రాయింగ్, సాంగ్స్, పోయెమ్స్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఆర్జెడి రాఘవరెడ్డి, డిఇఒ అనురాధ మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు అనేక రంగాలలో రాణించాలని క్రీడలు, సాంస్కృతిక, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి వాటిలో సర్వతో ముఖాభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. అనంతరం 9 నుంచి 12 తరగతుల వరకు జిల్లాస్థాయిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన వారిని బాలుర నుంచి ఒకరిని బాలికల నుంచి ఒకరిని ఎన్నిక చేయబడి వీరిని త్వరలో గుజరాత్లో వారం రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించి

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డిఇఒ అనురాధ

అనంతరం జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఎఎంఒ ధనలక్ష్మి, ఎఎఎంఒ రామాంజనేయులు రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రాహుల్ మీనా, సమగ్ర శిక్ష, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - కడప

వైసిపి ప్రభుత్వం వల్ల మీ ఇంట్లో మంచి జరిగి ఉంటేనే నాకు ఓటేయండి అని ఎన్నికల ప్రచారంలో కడప

ఎన్నికల ప్రచారంలో డిప్యూటి సిఎం అంజద్‌బాషా

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంజాద్‌బాషా ఇంటింటికి వెళ్లి కోరారు. శుక్రవారం 15వ డివిజన్ కార్పొరేటర్ కుర్ర లక్ష్మీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. జ్యోతి కెమికల్స్, సరోజినీనగర్ కాలనీ , వీరారెడ్డి నివాసం వద్ద నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో నాయకులు, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, రాష్ట్ర చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

రేపు ఆదర్శ పాఠశాలలో ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఈనెల 21న ఆదివారం రెడ్డి వారి పల్లి వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంకు ఆరవ తంగతి ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.సత్య నారాయణమూర్తి తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబం ధిం చిన 6వ తరగతి ప్రవేశానికి ఇదివరకే దర ఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆన్ లైన్‌లో హాల్ టిక్కెట్లు పొంది, పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని తెలిపారు. ఉదయం 9గంటలకే విద్యా ర్థులందరూ పరీక్షా కేంద్రానికి చేరుకో వాల న్నారు. 10 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యా ర్థులందరూ సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

మంత్రి పెద్దిరెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటనను మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వైసిపి మండల కన్వీనర్ సదాశివరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 21న ఆదివారం మంత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిమ్మనపల్లెకు వస్తున్నారని, భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొంటున్నట్లు తెలిపారు. మదనపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దేశాయి తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్‌రెడ్డి, ఎపిఎండిసి చైర్మన్ సలీం అస్లాం, మున్సిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి పాల్గొంటున్నారని చెప్పారు. మండల వైసిపి నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

నేడు ఓటు ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-గాలివీడు

ఓటుహక్కుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం 8 గంటలకు తహశీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు మహిళా సంఘాలు, డ్వాక్రా మహిళలు, విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ శ్రీనివాసులు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్, ఎస్ఐ, ఎండిఒ, అధికారులు, ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

వైసిపి విజయానికి కృషి చేస్తాం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నియోజకవర్గంలో మరోసారి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ద్వారకనాథ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసినట్లు తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధిలో ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా నియోజకవర్గంలో జరగని అభివృద్ధిని కేవలం ఐదు సంవత్సరాలలో ఆయన చేసి చూపిం చారని అన్నారు. ముఖ్యంగా దక్షిణ శ్రీశైలంగా ప్రసిద్ధిగాంచిన మల్లయ్య కొండలో వెలసిన మల్లికార్జునస్వామి ఆలయం అభివృద్ధి గుర్తుండి పోతుందని అన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించారిన అన్నారు. చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని కోరారు.

ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న శ్రీనివాసులరెడ్డి

రాజీనామా పత్రాన్ని చూపుతున్న వాలంటీర్లు

వాలంటీర్లు రాజీనామా

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నిమ్మనపల్లె మండలంలో వాలంటీర్ల రాజీనామాలు గత కొన్ని రోజులుగా కొనసాగుతూ ఉన్నాయి. ఇప్పటికే మండలంలో 30 మంది వాలంటీర్లు రాజీనామా చేయగా, శుక్రవారం తవళం, నిమ్మనపల్లె గ్రామాలలో పనిచేస్తున్న మరో 15 మంది వాలంటీర్లు తమ రాజీనామా పత్రాన్ని ఎంపిడిఒ షాలెట్‌కు అందించారు. దీనితో ఇప్పటివరకు మొత్తం 45 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని ఎంపిడిఒ తెలిపారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో వాలంటీర్లు నిస్వార్ధంగా ప్రజలకు సేవలు అందిస్తూ, సంక్షేమ పథకాలను నేరుగా వారి ఇంటి వద్దకే చేర్చారని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ప్రాణాలకు సైతం తెగించి సేవలు అందిస్తూ తాము ప్రజలకు అండగా నిలబడ్డామన్నారు. అటువంటి వాలంటీర్లపై టిడిపి, జనసేన, బిజెపి పార్టీల కూటమి ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేసి కనీసం పింఛన్ దారులకు పింఛన్ పంపిణీ చేయటానికి వీలు లేకుండా తమను దూరం చేశారని అన్నారు. దీనితో ఎన్నికల కమిషన్ ఎన్నికల నియమాలని అనుసరించి ఎన్నికల ప్రచారాల్లో తాము పాల్గొనకూడదని షరతులు విధించిందన్నారు. నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసిన తాము ప్రజలకు దూరంగా ఉండాలని చెప్పడంతో కలత చెంది తామంతా స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రచారాల్లో పాల్గొని జగనన్న అందించిన సంక్షేమ ఫలాలను, తాము ప్రజలకు అందించిన సేవలను వివరించి జగనన్నకు మద్దతుగా నిలుస్తామని తెలిపారు. **గాలివీడు:** మండలంలోని పెరంపల్లిపల్లి, గాలివీడు, నూలివీడు, గరుగుపల్లి, అరవీడు గ్రామాలలోని వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ శ్రీనివాసులు పేర్కొన్నారు. **లింగాల** : మండల కేంద్రమైన లింగాలలో ఉన్న 13 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ఆ మేరకు ఎంపిడిఒ జ్యోతిష్ణకు వారు రాజీనామాలు అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా తమ ప్రాణాలు తెగించి వారికి కేటాయించిన ఇళ్ల వద్దకు వెళ్లి ప్రజలకు సేవ చేశామన్నారు. ఎన్నికల సమయంలో తమను దూరం పెట్టడంతో స్వచ్ఛందంగా రాజీనామా చేసి జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేసేందుకు గ్రామాల్లో పర్యటిస్తామని వాలంటీర్లు తెలిపారు. **చాపాడు :** మడూరు సచివాలయ పరిధిలో పనిచేస్తున్న 13 మంది వాలంటీర్లు శుక్రవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఇఒపిఆర్‌డి రాధాకృష్ణవేణికి అందజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి గెలుపునకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఎన్నికల్లో పాల్గొనేందుకు వాలంటరీ వ్యవస్థ అడ్డు వస్తుండడంతో అందుకు రాజీనామా చేసామని తెలిపారు. సిఎం జగన్ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేశారని, వాటిని ప్రతి ఇంటికి వెళ్లి గుర్తు చేస్తామని తెలిపారు **దువ్వూరు :** పట్టణంలో 26 మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఆ మేరకు రాజీనామ పత్రాలను ఎంపిడిఒ సుగుణశ్రీకి అందజేశారు.

విద్యార్థులకు పుస్తకాలు వితరణ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

కల్నల్ ఎఎస్ఎన్ రావు, వెటరన్ రచించిన దిమాస్టర్ మైండ్స్ గ్రంథాన్ని అను వదించిన పత్తికొండ పావని సౌజన్యంతో పట్ట ణంలోని స్థానిక బాలిక ప్రభుత్వ ఉన్నత పాఠ శాలకు రూ. 7 వేలు విలువ గల ఎన్‌సిసి పరీ క్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందిం చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్ మాట్లాడుతూ పావని విద్యా ర్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పుస్త కాలను అందించడం శుభ పరిణామ మమని అన్నారు. ఈ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో దోహదపడ తాయని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జితేందర్‌రావు, ఎన్.క్రిష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, వెంకట రమణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

పుస్తకాలను చూపుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

అభివృద్ధిని చూసి ఆదరించండి : వైసిపి

నిమ్మనపల్లి: ఎన్నికల ప్రచారంలో నిస్సార్ అహ్మద్, వైసిపి నాయకులు

ప్రజాశక్తి-రామసముద్రం

వైసిపి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మో హన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని మదనపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ పేర్కొన్నారు. మొదటిరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని కురిజల పంచాయతీలోని దొడ్డిపల్లి గ్రామం నుంచి మాజీ ఎంపిటిసి దొడ్డిపల్లి ఆనంద్ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆర్.నడింపల్లి పంచా యతీ ఎంపిటిసి రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతు న్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వైసిపి అధికారంలోకి వచ్చి నప్పటి నుంచి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి హామీనిచ్చిన పథకాలన్నీ 99శాతం అమలు చేశా రని అన్నారు. అమ్మఒడి పథకంతో పేదలు తమ పిల్లలను చక్కగా చదివించుకుంటున్నారని అన్నారు. వృద్ధులకు ఒకటవ తేదీ ఉదయాన్నే వాలంటీర్ల ద్వారా పింఛన్లు అందించారని తెలి పారు. రైతులకు పెట్టుబడి సాయం కింద ఏటా రూ.13, 500లతో రైతు భరోసా కేం ద్రాల ద్వారా నాణ్య మైన ఎరు వులను అందిస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ ఆర్ చేయూతతో మహి ళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించారని అన్నారు. నవరత్నాల పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. చంద్రబాబు అధికార దాహంతో జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకున్నారని చెప్పారు. సిఎం జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని అసత్య ప్రచా రాలను చేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పక్షాల మాటలు నమ్మవద్దని కోరారు. సంక్షేమ పాలన కోసం మరోసారి వైసిపికి అండగా నిలిచి ఎమ్మెల్యేగా తనను, ముఖ్య మంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో ఎంపిపి కుసుమకుమారి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ కేశ రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొండూరు కృష్ణారెడ్డి, వైస్ ఎంపిపిలు రమణారెడ్డి, గంగాధర్ నాయుడు, ఎంపిటిసి పద్మ, సర్పంచ్‌లు మంగమ్మ, ఆదినారాయణ, కేశవ, ఈశ్వర, కత్తి వాలెప్ప, మాలమహానాడు మండల అధ్యక్షులు అంబరీష్, వార్డుమెంబర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** మండలంలోని రాచవేటివారి పల్లె గ్రామంలో సర్పంచు సుబ్రమణ్యం ఆధ్వ ర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారం భించిన నిస్సార్‌అహ్మద్‌కు ఎంపిపి నరసింహులు, మండల కన్వీనర్ సదాశివరెడ్డి, సర్పంచ్ సుబ్రమణ్యం, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో అడుగడుగునా ఆయనకు జనం నీరాజనం పలికారు. రాచవేటివారిపల్లి గ్రామంలోని ఎగువమా చిరెడ్డిగారిపల్లె, దిగువమాచిరెడ్డిగారిపల్లె, దిగువ మాచి ఒడ్డిగారిపల్లె కాలనీ, గుడ్డవారిపల్లె, మాదిగపల్లె, ఆచార్లపల్లె, రాచవేటివారిపల్లెలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తనను, రాజంపేట ఎంపీగా పోటీ చేస్తున్న పి.వి.మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో వైసిపి పార్టీ మండలాధ్యక్షులు సదాశివరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఆర్.ఐ.రమణారెడ్డి, ఆర్‌బికె చైర్మన్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామ మోహ న్‌రెడ్డి, సర్పంచ్‌లు సుబ్రమణ్యం (మధు), చంద్ర యుడు, ఉషారాణి, ఎంపిటిసి రెడ్డి వెంకటేష్, నాయకులు శ్రీనివా సులురెడ్డి, సాయిప్రసాద్‌రెడ్డి, ఇర్ఫాన్ ఖాన్, రఘునాథ రెడ్డి, నాగరాజా, రవికుమార్ పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే అభివృద్ధి : 'చింతల'

కలికిరి: వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైసిపి ప్రభుత్వానికి మరొకసారి ప్రజలంతా అండగా నిలవాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. స్థానిక మండలంలోని పల్లవోలు గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పల్లవోలు కస్పా, పడమ టపల్లి, తూరుపల్లి, పారప్పగారిపల్లి (లింగపల్లి)లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల్లో భాగంగా ప్రభుత్వ పథకాల కొనసాగాలన్నా, విద్యార్థులకు అమ్మఒడి రావాలన్నా, రైతులకు రైతు భరోసా కొనసాగాలన్నా, అక్క చెల్లెమ్మలకు ఆసరా చేయూత రావాలన్నా, అవ్వ తాతలకు ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నా వైసిపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మీ అందరి సహాయ సహకారాలతో ఎల్లవేళలా నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలే నా సమస్యలుగా బాధ్యతగా వ్యవహరించి నా వంతు చేయాల్సిన పనిని నిర్వహిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటానని అన్నారు. మరోమారు ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా మిథున్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్ర మంలో మం డల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, రాష్ట్ర మాజీ మార్కెట్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, జడ్‌పిటిసి పద్మజా లోకవర్ధన్, ఎంపిటిసి రమణ ప్రతాప్ కుమార్‌రెడ్డి, (అలియాస్ బాబు,) సహకార్ బ్యాంక్ మాజీ త్రిసభ్య కమిటీ సభ్యులు మైనార్టీ సీనియర్ నాయకులు జుబేర్ అహ్మద్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి వి.హరి, ఇస్తియాక్ అహ్మద్, యువ నాయకులు జునేద్ అహ్మద్, లక్ష్మీనారాయణ, చిన్న రెడ్డప్ప రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆగాముద్దీన్, సర్పంచ్ రెడ్డివారి వెంకట్ రెడ్డి, నాయకులు మధు రెడ్డి మహేందర్ రెడ్డి, కేంగన ప్రసాద్, మద్దిరాల మల్లికార్జున, శివయోగి శివాజీ, పండు, ఎం ఆర్ జి వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

కలికిరి : కరపత్రాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కాంగ్రెస్‌లో చేరిన వారితో పవన్‌కుమార్ రెడ్డి

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

ప్రజాశక్తి - రామసముద్రం

మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి నివాసంలో శుక్రవారం కమ్మవారిపల్లి పంచాయతీలో పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పవన్ కుమార్‌రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పార్టీపై తనపై నమ్మకంతో పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారని తెలిపారు. రెండు మూడు రోజుల్లో నియోజకవర్గ పరిధి నుండి ఇంకా చాలామంది నాయకులు , సర్పంచ్‌లు చేరుతారని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికే నిశ్శబ్ద ఉప్పెనలా ప్రజలు తనకు సేవచేసే అవకాశం కల్పించి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. చెంబకూరు పంచాయతీలో పెద్ద ఎత్తున తమ ప్రచార కార్యాక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమానికి ప్రజలంతా తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే భావితరాల భవిష్యత్తు కోసం మదనపల్లి నియోజకవర్గంలోని ప్రజలకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకటేష్, నాగభూషణ, లోకేష్ , గురుమూర్తి, మోహన, కాకర్ల రమేష్, జక్కనవారిపల్లి చలపతి పాల్గొన్నారు.

డ్రైవర్‌తో మాట్లాడుతున్న ఎస్ఎస్‌టి అధికారి లక్ష్మి

సరిహద్దు చెక్ పోస్టుల వద్ద తనిఖీలు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రాష్ట్రంలో ప్రస్తుతం ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంగా ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని కర్ణాటక బార్డర్ చెక్ పోస్ట్ కానుగమాకులపల్లి వద్ద ఎస్ఎస్‌టి అధికారి లక్ష్మి ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనం, నాలుగు చక్ర వాహనాలు, త్రీ వీలర్ వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. కర్ణాటక బార్డర్ నుంచి ఎలాంటి అక్రమ మద్యం, నగదు రాకుండా ప్రతినిత్యం వచ్చిపోయే వాహనాలను తనిఖీ చేస్తూ రికార్డులు లైసెన్స్ లేని వాహనాలను సంబంధిత అధికారులకు తెలియజేస్తూ విధులు నిర్వహించారు.ఎన్నికల నేపథ్యంలో సరిహద్దుల్లో కట్టుది ట్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో కాని స్టేబుల్ శ్రీనివాసులు, కుమార్, ఈశ్వరయ్య వీడియో గ్రాఫర్ గౌతమ్ పాల్గొన్నారు.

'మిట్స్'లో ఫ్లాష్ మోబ్

ప్రజాశక్తి-మదనపల్లి

అంగళ్ళు సమీపంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఈ నెల 25, 26వ తేదీలలో జాతీయ స్థాయిలో టెక్నో - కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ అశ్వ్ 2024 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఈ కార్యాక్రమం లో భాగంగా శుక్రవారం కళాశాల ప్రాంగణం లో ఫ్లాష్ మోబ్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. కళాశాల విద్యార్థులు డాన్స్ చేసి విద్యార్థులు శ్రోతలను అలరించారు. ఈ నెల 25 మరియు 26 వ తేదీలలో జరుగు ఈ అశ్వ్ కార్యక్రమానికి సినీతారలు, గాయకులు వస్తున్నట్లు ఆయన అన్నారు. 25న హీరో నిఖిల్, ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ ఆర్‌జె.సూర్య, 26 వ తేదీన ప్రముఖ గాయకులు అర్జున్ విజయ్, సింధూజా శ్రీనివాసన్, ఎం.వర్ధకులు రాబోతున్నట్లు తెలిపారు.ఇంజినీరింగ్, డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

సంక్షేమ పాలన టిడిపితోనే సాధ్యం

ఇంటింటి ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-గాలివీడు

రాష్ట్రంలో సంక్షేమ పాలన టిడిపితోనే సాధ్యమని రాయచోటి అసెంబ్లీ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి సోదరుడు లక్ష్మీకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోపనపల్లి పంచాయతీలోని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను ప్రతి గడపకు అందిస్తారని చెప్పారు. మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు, ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18 ఏళ్ల నిండిన మహిళలకు నెలకు రూ.15 వేలు అందిస్తారని చెప్పారు. చదువుకునే పిల్లలకు ఇంటిలో ఎంత మంది ఉంటే అంత మందికి ఏటా రూ. 15 వేలు చొప్పున అందిస్తారని, రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు, వృద్ధులకు నెలకు రూ.4వేలు పిం ఛన్ అమలు చేస్తారని అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి అందజేస్తారని చెప్పారు. వచ్చే ఎన్ని కల్లో రాంప్రసాద్‌రెడ్డిని గెలిపిస్తే ఎళ్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో మిట్టపల్లి వెంకటరమణారెడ్డి, డాక్టర్ కోటిరెడ్డి, టిడిపి కార్యకర్తలు, ప్రజలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ రథసారధి సిఎం జగన్ : జడ్‌పిటిసి

ప్రజాశక్తి-చెన్నూరు

వైఎస్.జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని చింతకొమ్మదిన్నె జడ్‌పిటిసి నరేన్ రామాంజనేయులురెడ్డి అన్నారు, శుక్రవారం ఆయన వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి మైనార్టీ కాలనీలోని 4,5 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని, ప్రతి కుటుంబంలో మేలు జరిగి ఉంటేనే వైసిపి పట్టం కట్టాలని కోరారు. సంక్షేమ పథకాలు అమలు జగన్‌తోనే సాధ్యమన్నారు. కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పి. రవీంద్రనాథరెడ్డిని, కడప ఎంపీ అభ్యర్థి వై.ఎస్. అవినాష్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్వర్ బాషా, మునీర్ అహ్మద్, జుమన్, నూర్, సాదిక్ అలీ, కరీం, షఫీర్, అబ్దుల్ రబ్, వారిష్, హస్రత్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్ బాబు, జి.ఎన్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌విఎస్‌ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు గణేష్ రెడ్డి, ఎం.రవి రెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు నిరంజన్ రెడ్డి శ్రీనివాసరాజు, గుమ్మల మధుసూదన్ రెడ్డి, మెడికల్ రవి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, వైసిపి నాయకులు సత్య రాజు, ప్రదీప్ కుమార్ రెడ్డి, నిత్య పూజయ్య, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు

వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డులు

ప్రజాశక్తి-కడప అర్బన్

పోలీస్ సిబ్బందిని ప్రోత్సహించే క్రమంలో ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ అత్యుత్తమ పనితీరు కనబరచిన వారికి 'వీక్లీ బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డ్' ను అందచేస్తున్నారు. శుక్రవారం నలుగురు సిబ్బందిని ఎంపిక చేసి నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందచేసి ప్రత్యేకంగా అభినందించారు. ఎన్నికల నేపథ్యంలో పిపి కుంట చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీల్లో బొలెరో క్యాంపర్ వాహనంలో ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ.5.07 కోట్ల విలువైన బంగారు నగలు స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర పోషించిన బి. కోడూరు హెడ్ కానిస్టేబుల్ పి.పి యాదవ్, బద్వేలు రూరల్ కానిస్టేబుల్ పి.సిద్ధారెడ్డిని అభినందించారు. ఆర్.కె వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల వాహన తనిఖీల్లో ఎలాంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ. 12,39,430 నగదు ను స్వాధీనం చేసుకోవడంలో కీలక పాత్ర వహించిన హోంగార్డ్ కె.కృష్ణయ్యను ప్రత్యేకంగా అభినందించారు. అప్రమత్తతతో, అంకితభావంతో విధులు నిర్వర్తించి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. నగదు రివార్డు, ప్రశంసా పత్రం అందించారు. ఇటీవల చిన్న చౌకు పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచర్ ను అరెస్టు చేసి 35 గ్రాముల బంగారు చైన్‌ను స్వాధీనం చేసుకోవడం లో కీలకపాత్ర పోషించిన కానిస్టేబుల్ పి.వి శ్రీనివాసులుకు ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందించారు.

ప్రచారం నిర్వహిస్తున్న వరదరాజులరెడ్డి

37వ వార్డులో 'వరద' ప్రచారం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు(పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి ఎన్నికల ప్రచారాలు జోరు అందుకున్నాయి. శుక్రవారం ఉదయం 37వ మున్సిపల్ వార్డు మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు, ఆయన కుమారుడు వద్ది ఓబులేసు ఆధ్వర్యంలో వారులో ప్రచారం నిర్వహించారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి ఎన్నికల ప్రచారంలో ప్రతి ఇంటికెళ్లారు. టిడిపి మేనిఫెస్టోలో పొందుపరిచిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కడప ఎంపీ అభ్యర్థిగా చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి, నియోజక వర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో టిడిపి ముఖ్య నేతలు చదిపిరాళ్ల రాంగోపాల్ రెడ్డి, ఇవి సుధాకర్ రెడ్డి, వి.ఎస్ ముక్తియార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురాంరెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, వంగనూరు మురళీధర్ రెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, బద్వేలు శ్రీనివాసుల రెడ్డి(వాసు), బొగ్గుల సుబ్బారెడ్డి, జింక రమణమూర్తి, సిద్దయ్య, నాగేశ్వర్ రెడ్డి, నంగనూరు పల్లె నాగేష్ యాదవ్, చౌటపల్లి లక్ష్మీరెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, లాయర్ శీను, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం టిడిపితోనే సాధ్యం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

సంక్షేమం, అభివృద్ధి టిడిపి కూటమితోనే సాధ్యమని మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మారెడ్డి సాహితీ రెడ్డి, మారెడ్డి మేఘన రెడ్డి, మారెడ్డి చందన రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని మారుతి హాల్ ఏరియా, రవీంద్రనాథ స్కూల్ ఏరియా, చౌడమ్మ వీధి, భవానిపేట ప్రాంతాల్లో శుక్రవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్‌డిఎ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు అయిన మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి), భుపేష్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పులివెందుల మున్సిపాలిటీ ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సుంకేశులలో 'పుట్టా' ప్రచారం

ప్రజాశక్తి - ఖాజీపేట

రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని మైదుకూరు నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధి లోని సుంకేసులలో కృష్ణ చైతన్యరెడ్డితోపాటు ఆయన అనుచర వర్గం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. వైసిపి పాలనకు ప్రజలు చరమగీతం చెప్పనున్నట్లు తెలిపారు. టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ సందుల నాగశివారెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి, త్రిపురవరం హరినాథ్ రెడ్డి, కొంగాని వెంకటసుబ్బయ్య యాదవ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, పత్తూరు ఉప సర్పంచ్ ముత్తూరు రమణ, జానకి రామ్‌నాయుడు, ఫరూక్, హబీబ్, పాపన మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

భూమిలో తేమలేక..ఎండుతున్న పంటలు

ధర బాగున్నా.. దిగుబడి లేదని వరి రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - చాపాడు

ఈ ఏడాది తీవ్ర వర్షాభావంతో వేసవిలో జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి. భూమిలో తేమలేకపోవడంతో సాగులో ఉన్న పంటలు ఎండిపోతున్నాయి. పలువురు రైతులు అందుబాటులో ఉన్న బోరుబావులు, ఇతర నీటి వనరుల కింద సాగుచేసిన వరి పంట ఎండిపోతోందని రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. వర్షాభావంతో వేసవిలో పంటల సాగు కూడా గణ నీయంగా తగ్గింది. గతంలో వేసవి సీజన్‌లో 5వేల ఎకరాలలో సాగు చేసే వరి పంట.. ఈ ఏడాది 500 ఎకరాల లోపు మాత్రమే సాగైంది. ఆ పంట కూడా సరైన నీటి వసతి లేక ఎండు ముఖం పట్టింది. చాపాడు, సీతారామాపురం, చియ్యపాడు, అన్నవరం, గుంత చియ్యపాడు, సిద్ధారెడ్డిపల్లి గ్రామాల పరిధిలో వరి పంటను రైతులు సాగు చేశారు. ప్రారంభంలో సాగుకు అవసరమైన నీరు అందుబాటులో ఉండడంతో రైతులు పంటను సాగు చేశారు. భూగర్భ జలాలు అడుగంటి పోవ డం, ఎండ తీవ్రత అధికంగా ఉండడం, విద్యుత్ సరఫరాలో కోత లు విధించడంతో పంట దెబ్బతింది. వరి పంటకు నిత్యం నీరు ఉండాల్సిన పరిస్థితి. అయితే ఎండ తీవ్రత అధికంగా ఉండడం వలన వరి పంటలో నీటిని నిల్వ ఉంచడం రైతులకు సాధ్యం కావ డంలేదు. కుందూ నది పరిధి గత వేసవిలో విరివిగా వరి పంటను సాగు చేసే రైతులు ఈ ఏడాది విరామం ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

భవానినగర్ వద్ద ఎండిపోయిన వరి పంట

సాగునీరు ఎలాగైనా సరఫరా చేసుకోవ చ్చునని పంట సాగుచేసిన రైతులు కూడా ప్రస్తుతం ఢీలా పడిపో యారు. వరి పంట ఎండి పోతూ ధాన్యం తాలు పోతోంది. సాగుకు వెచ్చించిన ఖర్చులు కూడా వస్తాయో, రావో అని రైతుల్లో ఆవేదన నెలకొంది. వరి ధాన్యం ధర మాత్రం పుట్టి రూ.15వేలు. ధరలు ఆశాజ నకంగా ఉన్న సందర్భంలో దిగుబడులు రాకపోవడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఎకరాకు 8 నుంచి 15 బస్తాలు మాత్రమే దిగు బడి వస్తోంది. వరి పంట సాగుకు ఎకరాకు రూ.30 నుంచి రూ. 40 వేల వరకు ఖర్చులు అయ్యాయని రైతులు పేర్కొంటున్నారు.

ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల అబ్జర్వర్ రమేష్ భారతి

పజాశక్తి - పులివెందుల రూరల్

మే 13న జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలను ఇసి నియమ నిబంధనలకు లోబడి అందరూ పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని ఎంపీ ఎన్నికల అబ్జర్వర్ రమేష్ భారతి అధికారులను ఆదేశించారు. స్థానికంగా శుక్రవారం ఆయన పులివెందుల ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేష్, పలువురు అధికారులతో ఆర్‌డిఒ కార్యాలయంలో రమేష్ భారతి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా పులివెందుల అసెంబ్లీ, కడప పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై తీసుకున్న చర్య లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిం చాలని, ఎక్కడ కూడా ప్రలోభాలు లేకుండా చూడాలన్నారు. ఒకవేళ ఏమైనా ఫిర్యాదులు వస్తే వెంటనే రాష్ట్ర ఎన్నికల అధికారికి నివేదించాలన్నారు. ఎన్నికల నిబంధన మేరకు నడుచుకోవాలని, ఎవరైనా వాటిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ నియోజవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకటేశు, అధికారులు ఉన్నారు.

మైదుకూరు : మైదుకూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాల యాన్ని ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజేశ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఎన్నికల గురించి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. జాగ్రత్తగా అన్ని అంశాలను పరిశీలిం చాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్ర మోహన్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వై.నరేంద్రనాథ్‌రెడ్డి, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైసిపి ధ్యేయం

ప్రజాశక్తి - వేంపల్లె

పేద ప్రజల సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఆపార్టీ నేతలు సతీష్‌కుమార్ రెడ్డి, సిఎం బామర్ది డాక్టర్ ఇసి దినేష్‌రెడ్డి పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండ లంలోని నాగూరు గ్రామంలో వారితోపాటు జడ్పీటీసీ రవి కుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రి, సివిల్ సప్లయ్ డైరెక్టర్ షబ్బీర్ వలి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. సిఎం జగన్ రెడ్డి అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వైసిపి పాలనలో ప్రతి ఇంటికి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అందినట్లు పేర్కొన్నారు. మళ్లీ రెండోసారి సిఎంగా జగన్‌రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్యేగా జగన్, ఎంపీగా అవినాష్‌రెడ్డిని అత్యధిక మైనార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో నాగూరు సర్పంచ్ జగన్ మోహన్ రెడ్డి, నాయకులు రామ్మోహన్‌రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, ఓబుల్‌రెడ్డి, హరికుమార్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, నాగార్జునరెడ్డి, హజ్ హౌస్ డైరెక్టర్ మునీర్, భారతి, చాను, జిలాన్, మునీర్, రవిశంకర్ గౌడ్, షేక్షావలి, మటన్ బాబా, అసనయ్య, యూసుఫ్, ముత్యాల ఆంజ నేయులు, కాణిపాకం దేవస్థానం డైరెక్టర్ కొండయ్య, మైనార్టీ మం డల ప్రధాన కార్యదర్శి నిసార్, హబీబ్, కటిక చంద్ర శేఖర్, కమతం రాజా, పాస్టర్ రవి, మణి గోపాల్‌రెడ్డి, కృష్ణయ్య పాల్గొన్నారు.

చక్రాయపేట : చక్రాయపేట పంచాయతీలోని యార్లవాండ్లపల్లె గ్రామంలో పెద్దింటి రామచంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం వైసిపి మండల ఇన్‌ఛార్జి వైయస్ కొండారెడ్డి, ఎస్‌వి సతీష్‌కుమార్‌రెడ్డి కుమారులు తుషార్ నాగిరెడ్డి, రోహన్ రెడ్డి, వైయస్ రాహుల్ రెడ్డి సమక్షంలో పలు కుటుంబాలు వైసిపిలో చేరాయి. కూతల ఈశ్వరయ్య, నీరు కుట్టు శివ, కొండయ్య, బాలయ్య, భీమయ్య, మణికంఠ, చంద్రశేఖర్, చెన్నప్ప, మునెయ్య, చిన్న చెన్నయ్య, సుబ్బరాయుడు, గంగాధర, నాగేశ్వర, దేవేంద్ర, చెన్నయ్య, రాజమ్మ, చెన్నమ్మ, మల్లిక, శేఖర్‌తో పాటు 80 కుటుంబాలు టిడిపి నుండి వైసిపిలో చేరాయి. ఉప్పల వాండ్లపల్లె, దళితవాడ, యార్లవాండ్ల పల్లె, గ్రామాల్లో వారు ఇంటింటి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మంచి చేసే జగనన్నను, అవినాష్‌రెడ్డిని గెలిపించుకుందామన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను భారీ మెజార్టీతో విజయం సాధించేందుకు అందరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి శివప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి, ఎంపిపి మాధవి బాలకృష్ణ, సింగల్ విండో అధ్యక్షుడు శేషారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లోమడ రామాంజుల రెడ్డి, ఎంపిటిసి ఇందుకూరు శ్రీనివాసులు, సర్పంచ్ హర్షద్ బాషా, నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపిలో చేరినవారితో నాయకులు

అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

అగ్ని ప్రమాదాలను ఎలా ఎదుర్కోవాలో వైద్య సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని పట్టణ అగ్నిమాపక ఇన్‌ఛార్జి అధికారి రామకృష్ణ సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా దినేష్ నర్సింగ్ హోం, రాఘవేంద్ర నర్సింగ్ హోంలో శుక్రవారం సిబ్బంది, ప్రజలకు విద్యుత్, గ్యాస్ వల్ల జరిగే అగ్నిప్రమాదాల నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పొగతో నిండిన గదుల్లో చిక్కుకున్న వారిని ఎలా రక్షించాలి, నీటిలో పడి నీరు తాగి స్పృహ కోల్పోయిని వారికి ప్రథమ చికత్స ఎలా చేయాలి అనే విషయాలపై డెమో ఇచ్చారు. కార్యక్రమంలో హాస్పిటల్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రొద్దుటూరు జిల్లా హాస్పిటల్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. రీజినల్ ఫైర్ ఆఫీసర్ యం.భూపాల్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఐ.ధర్మా రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ ఆనంద్ బాబు పాల్గొ న్నారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు, జరగక ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. పలు డెమో ఇచ్చారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి రఘునాథ, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

మనిషి ప్రాణాలను కాపాడే రక్తదానం చాలా గొప్పదని పశువైద్య కళాశాల కాంట్రాక్ట్ ఉద్యోగి రాజేష్ తెలిపారు. స్థానిక ఆసుపత్రిలో ఓ మహిళ థైరాయిడ్‌తో బాధపడుతూ చికిత్స పొందుతోంది. ఆ మహిళకు రక్తం అవసరం కాగా సమాచారం అందుకున్న రాజేష్ వెంటనే స్పందించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ తాను తరచూ రక్తదానం చేస్తుంటానని, ఇది 14వ సారి అని తెలిపారు. రక్తదానం గురించి సమాజంలో చాలా అపోహలున్నాయని, ఇవి వాస్తవాలు కావన్నారు. తరచూ రక్తదానం చేయడం వల్ల మన ఆరోగ్యం బాగుండి.. మనం చురుగ్గా ఉంటామన్నారు. ఇతరుల ప్రాణాలను నిలిపిన వాళ్లమవుతామన్నారు.

చాపాడు ఎంపిడిఒ బదిలీ

ప్రజాశక్తి - చాపాడు

చాపాడు ఎంపిడిఒ మహబూబ్ బీని ఎన్నికల విధుల్లో భాగంగా ఉన్నతాధికారులు చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. ఎన్నికల సాధారణ బదిలీల్లో భాగంగా కలసపాడు నుంచి చాపాడు మండల ఎంపిడిఒగా మహబూబ్ బీ గత నెలలో బాధ్యతలు చేపట్టారు. అయితే సొంత జిల్లాలో విధులు నిర్వహించకూడదని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రావడంతో ఆమెను చిత్తూ రుకు బదిలీ చేశారు. చాపాడు ఎంపిడిఒగా ఎర్రగుంట్ల ఇఒపిఆర్‌డి రహమ తుల్లాను ఇన్‌ఛార్జిగా నియమించారు.

తనయుడి కోసం తండ్రి ప్రచారం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

తనయుడు చదివిరాల భూపేష్ సుబ్బరామిరెడ్డి కడప పార్లమెంట్ అభ్యర్థిగా గెలిపించేందుకు తండ్రి మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి శుక్రవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. మండల పరిధిలోని గూడెం చెరువు పంచాయతీ పరిధిలోని రాజీవ్ కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కడప జిల్లా అభివృద్ధికి రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కడప తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా తన కుమారుడు భూపేష్‌రెడ్డిని, జమ్మలమడుగు ఎన్‌డిఎ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన తమ్ముడు మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం హనుమంతు, బాలు, ఖాదర్, బిజెపి, జనసేన పార్టీ పుల్లయ్య నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చూసి ఆదరించండి


ప్రజలతో మాట్లాడుతున్న ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని మడూరు గ్రామంలో శుక్రవారం ఎంపి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే ఎస్ రఘురామిరెడ్డి ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు. 5 సంవత్సరాల కాలంలో లబ్ధి చేకూరి ఉంటేనే ఓట్లు వేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో వైసిపికి పట్టం కట్టాలన్నారు. ప్రజలకు మంచి చేయడం వల్లనే తమకు ఘనస్వాగతం లభిస్తోందని వారు తెలిపారు. టిడిపి నాయకులు అమలు చేయలేని వాగ్దానాలు ఇస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్సీ రమేష్ యాదవ్, రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ మదీనా దస్తగిరి, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నాగిరెడ్డి, ఎంపిపి టి లక్షుమయ్య, శాంతరాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, నాయకులు ఎస్ఆర్ బాల నరసింహారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, రవిశంకర్ రెడ్డి, సర్పంచ్ లు శ్రీనివాసుల రెడ్డి, కిశోర్‌కుమార్ రెడ్డి, నాయకులు ఓబుళరెడ్డి, ఉదయ్, జయరామిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, మన్సూర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖాజీపేట : వైసిపిలోకి ప్రజలు పెద్ద ఎత్తున వలస వస్తున్నారు. ఎన్నికల తేదీ సమీపిస్తున్న కొద్దీ చేరికలు ఎక్కువవుతున్నాయి. శుక్రవారం పట్టణంలో కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి శ్రీనివాసులురెడ్డితోపాటు ఆయన అనుచర వర్గం వైసిపిలో చేరారు. కడప ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రఘురామిరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్నది వైసిపి ప్రభుత్వమేనని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి, అచ్చు కట్ల కరీముల్లా, రాఘవరెడ్డి, రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, మండల కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఇరగంరెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, మున్వార్ హుస్సేన్, కొండారెడ్డి, అంబటి శివారెడ్డి పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

బలవంతంగా పార్టీ మార్చడాన్ని మానుకోవాలి

ప్రజాశక్తి - మైదుకూరు

మండలంలోని మిట్టమానపల్లె పంచాయతీ మాచుగారిపల్లె గ్రామంలో గురువారం టిడిపి కండువాలు వేసుకున్నవారు 24 గంటలు తిరగ ముందే మళ్లీ వారు శుక్రవారం మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. వీరికి తోడుగా ఇంకా 30 కుటుంబాలు అదనంగా వైసిపిలో చేరాయి. ఎంపిటిసి అనుచర వర్గం గుడిసెనపల్లి ప్రసాద్, గుడిసెనపల్లి ఓబులేసు(కార్), గుడిసెపల్లి కరుణ, జన్నారం ఓబయ్య, సంపంగి సెండ్రాయుడు పార్టీలో చేరారు. కార్యక్రమంలో సిండికేట్ బ్యాంక్ చైర్మన్ మూల సుధాకర్ రెడ్డి, ఎంపిటిసి గుడిసెపల్లి గిరి, రాజోలి రామోహన్‌రెడ్డి, నారిబోయిన నారాయణ, రాజోలి రాజారెడ్డి, జంపంగి ప్రసాద్, జంపంగి సంపత్, కానాల చిన్న గోవింద్‌రెడ్డి, కానాల మల్లేష్‌రెడ్డి, ఎర్రపురెడ్డి పుల్లారెడ్డి, జంపంగి ఆనంద్, రాజోలి రామమోహన్ రెడ్డి పాల్గొన్నారు.

చాపాడు : టిడిపి నాయకులు గ్రామాల్లో బలవంతపు పార్టీ మార్పిడాన్ని మానుకోవాలని రాజువారిపేట సర్పంచ్ పెద్దిరెడ్డి రామసుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ వెన్నపూస రామసుబ్బారెడ్డి, వైసిపి నాయకుడు జయసుబ్బారెడ్డి సూచించారు. శుక్రవారం వారు మాట్లాడుతూ 24 గంటలు కాకముందే రాజువారిపేట గ్రామంలో పలు కుటుంబాలు టిడిపి నుండి మళ్లీ వైసిపి గూటికి చేరాయి. వీరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డిని కలిశారు. గురువారం కొంతమంది టిడిపి నాయకులు రాజువారిపేట వాసులను మభ్యపెట్టి ప్రొద్దుటూరులో మీటింగ్‌కు పోదామని చెప్పి వారందరికీ టిడిపి కండువాలు వేసి అటు సుధాకర్ యాదవ్‌ను, ఇటు గ్రామ ఓటర్లను మాయ చేశారన్నారు. గ్రామ ఓటర్లు ఎప్పుడు కూడా వైఎస్ కుటుంబం వెంటే ఉంటారని, ఎమ్మెల్యేగా ఎస్.రఘురామిరెడ్డిని గెలిపిస్తామన్నారు. జగనన్న అభివృద్ధి, సంక్షేమం కాదని మరో పార్టీలో చేరేదిలేదని వారు తెలిపారు. కార్యక్రమంలో సోమల మహేశ్వర్‌రెడ్డి, లోమడ జయరామిరెడ్డి, అయ్యవారిపల్లి మాధవరెడ్డి గంగారపు ఈశ్వర్‌రెడ్డి, పంగ శివకుమార్, పిడుగు రామన్న, నాగసర రవి, పిడుగు రవి, మద్దూరి సుబ్బిరెడ్డి, నారపురెడ్డి కృష్ణారెడ్డి, సుధాకర్, సుబ్బారామిరెడ్డి, విష్ణు పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డికి సహకరించేదిలేదు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జమ్మలమడుగులో వైసిపికి భారీ షాక్ తగలనుంది. వైసిపి ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి పట్టించుకోవడంలేదని జమ్మలమడుగు, మైలవరం మండల ముఖ్య నాయకులు పేర్కొంటున్నారు. త్వరలో ఎన్‌డిఎ కూటమిలో చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీన్ని బలపరిచేలా శుక్రవారం జమ్మలమడుగు మండల పరిధిలోని ఎస్ ఉప్పలపాడు గ్రామంలో తుంగభద్ర హై లెవెల్ కెనాల్ కమిటీ చైర్మన్ (టిబి హెచ్ ఎల్ సి) బి శ్రీనివాసులురెడ్డి సమక్షంలో జమ్మలమడుగు, మైలవరం మండలాల ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌రెడ్డిని వ్యతిరేకిస్తూ, ఆయనకు ఈ ఎన్నికలలో మద్దతు ఇచ్చేది లేదంటూ తీర్మానం చేసుకున్నట్లు సమాచారం. ఎమ్మెల్యే కార్యకర్తలను, నాయకులను పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో వద్దిరాల లక్ష్మయ్య, తొర్రివేముల గురువిరెడ్డి, కర్మలవారిపల్లె పుల్లారెడ్డి ఇతర అనుచరులు కలరు.

సమావేశానంతరం ముఖ్య నేతలు

జగన్ పాలనలో వ్యవసాయం నిర్లక్ష్యం

- పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి పాలనలో సంక్షేమం సంక్షోభంలో పడిందని పిసిసి మీడియాచైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రామాయణాన్ని కట్టే కొట్టే తెచ్చే అని మూడు ముక్కల్లో చెప్పినట్లు అప్పులు ఫుల్, అభివృద్ధి నిల్.. సంక్షోభంలో సంక్షేమం అని జగన్ పాలనను మూడు ముక్కల్లో చెప్పవచ్చు అన్నారు. 1956 నుంచి 2014 వరకు 58 సంవత్సరాల్లో 16 మంది ముఖ్యమంత్రుల పాలన కాలంలో రాష్ట్ర వాటాగా చేసిన అప్పు లక్ష కోట్ల రూపాయలు మాత్రమే అన్నారు. 2014 నుంచి 2019 వరకు 5 సంవత్సరాల కాలంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిన అదనపు అప్పు రూ.1.50 లక్షల కోట్లు అన్నారు. 2019 నుంచి 2024 వరకు 5 సంవత్సరాలలో జగన్ ప్రభుత్వం చేసిన అదనపు అప్పు రూ. 8.50 లక్షల కోట్లు అన్నారు. రూ.375 కోట్ల అప్పు కోసం జగన్ ప్రభుత్వం రాష్ట్ర రాజధానిని తాకట్టు పెట్టిందని ఆరోపించారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్నే హోల్‌సేల్‌గా తాకట్టు పెట్టడం తథ్యమని విమర్శించారు. వ్యవసాయానికి సాగునీటి రంగం గుండె కాయ లాంటిదన్నారు. సాగు నీటి, వ్యవసాయ రంగాలను జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసినట్లు తెలిపారు. బడ్జెట్ కేటాయింపులు, వ్యయం గణనీయంగా తగ్గిందన్నారు. బటన్ నొక్కడం, వివిధ పథకాల ద్వారా గత 5 సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చింది రూ.1,89,519 కోట్లు కాగా, పన్నుల వాత, ధరల మోత, చార్జీల వాత ద్వారా ప్రజల నుండి లాక్కొన్నది రూ. 3 లక్షల కోట్లు అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని తులసిరెడ్డి ప్రజలను కోరారు.

పుట్టాను సన్మానిస్తున్న డిఎల్ అనుచరులు

టిడిపిలో చేరిన డిఎల్ అనుచరులు

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు పట్టణానికి చెందిన మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి అనుచరులు శుక్రవారం ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరారు. వీరికి పుట్టా సుధాకర్ యాదవ్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. చేరినవారిలో కొండపల్లి హరి, ఇనుకొల్లు అమ ర్నాథ్‌రెడ్డి, భూపాలం సంతోష్, శ్రావణ్ ఉన్నారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. కార్యక్ర మంలో పట్టణ ప్రధాన కార్యదర్శి రాకెట్ రఫీ, తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ముడియం ప్రసాద్, 12వ వార్డు ఇన్‌ఛార్జి అక్బర్, తెలుగు యువత ఉపాధ్యక్షులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

– మైదుకూరు మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన జాకీర్, 12వ వార్డుకు చెందిన మాజీ కో-ఆప్షన్ నెంబర్ షబ్బీర్ వారి అనుచరవర్గం మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు, ఎపి రవీంద్ర, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎన్ శీను, శెట్టివారిపల్లె మధు, బిపి సుధాకర్ రెడ్డి, ఫరూక్, జహీర్, మహమ్మద్, కన్న, యశ్వంత్, వెంకీ, శివరామ్, రహమత్, జహీర్, సాయిరాజ్, సుబ్బయ్య పాల్గొన్నారు.

వైసిపి జిల్లా అధికార ప్రతినిధి....

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : శుక్రవారం నూర్‌బాషా దూదేకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శరాబు (పగిడాల) దస్తగిరి శ్రీనివాస నగర్‌లోని తన కార్యాలయంలో ప్రొద్దుటూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కొంతకాలంగా వైసిపి జిల్లా అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న ఆయన కొన్ని అనివార్య కారణాల వల్ల వైసిపి వీడి టిడిపిలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య నాయకులు చదిపిరాళ్ల రాంగోపాల్ రెడ్డి, కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి వివేక్ ముక్తియార్, ఈవి సుధాకర్‌రెడ్డి, వంగనూరు మురళీధర్‌రెడ్డి, పలువురు క్రియాశీలక నేతలు, కార్యకర్తలు, దస్తగిరి అభిమానులు పాల్గొన్నారు.

లింగాల : మండలంలోని రామ నూతనపల్లె గ్రామంలో పలువురు వైసిపి నుంచి టిడిపిలో చేరారు. శుక్రవారం పులివెందుల టిడిపి అభ్యర్థి బీటెక్ రవి ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టిడిపిలో చేరాయి. పార్టీలో చేరిన వారిలో మదన్ మోహన్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, మోహన్, బాల్‌రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఆంజనేయ రెడ్డి, కృష్ణ యాదవ్ ఉన్నారు. కార్యక్రమంలో మండల ఇన్‌ఛార్జ్ విశ్వనాథరెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

కొండాపురం : మండలంలోని ముచ్చుమర్రి గ్రామానికి చెందిన 15 కుటుంబాలు టిడిపిలో చేరాయి. ఎన్డీఏ కూటమి టిడిపి ఎంపీ అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి, బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణ రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో చామల రామిరెడ్డి, లక్ష్మిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్ రెడ్డి, జయచంద్రరెడ్డి, రాజు, రాజమోహన్ రెడ్డి, రాఘవరెడ్డి, సాంబశివారెడ్డి, బాల శేఖర్, ప్రసాద్, వెంకట నారాయణ, అంజన, బి.రాఘవరెడ్డి, బాల కొండయ్య, లక్ష్మీనాథ, బాబు, ప్రభాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ఉన్నారు.

మండలంలోని లావనూరు గ్రామానికి చెందిన జమ్మలమడుగు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వైవి నారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి (బ్రదర్స్) ఆధ్వర్యంలో సర్పంచ్ లక్ష్మినరసింహులుతోపాటు సుమారు 150 కుటుంబాలు ఎన్డీఏ కూటమిలో చేరాయి. వీరిని కూటమి పార్లమెంట్ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి చదిపిరాళ్ళ ఆదినారాయణరెడ్డి ఆహ్వానించారు. అనంతరం లావనూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌డిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి ఆలయంలో ఎలక్షన్ జిల్లా పరిశీలకులు

బ్రహ్మంగారిని దర్శించుకున్న జిల్లా ఎన్నికల పరిశీలకులు

ప్రజాశక్తి - బ్రహ్మంగారి మఠం

శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిని శుక్రవారం ఎలక్షన్ జిల్లా అబ్జర్వర్ సచేంద్ర సింగ్ మెహర దర్శించుకున్నారు. బ్రహ్మంగారి దేవస్థానం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆలయ మర్యాదలతో ఆయనకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను అందజేశారు. వీరబ్రహ్మేంద్ర స్వామి హిందీ పుస్తకం, ఫొటోలు ఇచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ జాన్సన్, వీఆర్వో కాశీరెడ్డి పాల్గొన్నారు.

ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడాదికి ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తుందని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని వీరన్నగట్టుపల్లె గ్రామంలో వారు ప్రచారం నిర్వహించారు. వారితోపాటు ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్, స్థానిక టిడిపి నేతలు ఇంటింటి ప్రచారం చేశారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. టిడిపి నేతలు బాబా, ఈశ్వరయ్య, గండి మాజీ దేవస్థానం చైర్మన్లు వెంకటస్వామి, రమణ, పిపి చెండ్రాయుడు, రెడ్డి కిషోర్, పోతిరెడ్డి శివ, దర్బార్, పీరా సాహెబ్, ఫయాజ్ (యంగ్ బాయ్) పాల్గొన్నారు.

ప్రధాన అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పరిశీలించాలి

- రైతు సేవా సమితి అధ్యక్షులు ఎవి.రమణ

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు నియోజకవర్గంలో ప్రధాన అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను అధికారులు పరిశీలించాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఎవి రమణ కోరారు. ఎన్నికల కమిషన్ నిర్ణయించిన పోటీ చేసే ఎమ్మెల్యే అభ్యర్థి రూ.40 లక్షలు మాత్రమే ఖర్చు చేయాలి అనే నిబంధన ఉందన్నారు.

రాజధాని నిర్మాణం చంద్రబాబుతోనే సాధ్యం

ప్రజాశక్తి - చక్రాయపేట

ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని టిడిపి మండల ఇన్‌ఛార్జి తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి కుమారుడు మారెడ్డి రామ్‌రెడ్డి, తాళ్లపల్లి మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సురభి గ్రామ పంచాయతీ కోమటిపేట, గాజులపేట, దళితవాడ, రెడ్డివారిపల్లి, రెడ్డివారిపల్లి ఎస్సీ కాలనీ, బండాయిగారిపల్లి, బాలతిమ్మయ్యగారిపల్లిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. టిడిపి మినీ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు. అధికారంలోకి వస్తే ఆ పథకాలు అమలవుతాయని వారు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో చక్రాయపేట, సురభి టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు : ఎంపీ

ప్రజాశక్తి-కడప

వైసిపి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు లాంటివని కడప ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ గడచిన 5 సంవత్సరాలలో ప్రభుత్వం సంక్షేమ పథకాలు అన్ని అమలు చేసిందన్నారు. జిల్లాను కూడా ఎంతో అభివృద్ధి చేశామన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి రెండు సంవత్సరాల్లో కోవిడ్ వల్ల విలువైన సమయం పోయిందన్నారు. అయినా కూడా ప్రజల సంక్షేమాన్ని మరువ లేదన్నారు. మిగిలిన మూడు సంవత్సరాల కాలంలో ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధి ఎంతో జరిగిందన్నారు. పరిశ్రమలు తీసుకువచ్చామన్నారు. రాబోవు రోజుల్లో లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఉక్కు పరిశ్రమకు సంబంధించి ఎన్ఒయు పూర్తయిందన్నారు. 2026లో తొలి దశ పనులు ప్రారంభమవుతాయన్నారు. మంచి నీటికి, సాగునీటికి కొరత లేకుండా చేసామన్నారు. 2014 నుండి 2019 వరకు టిడిపి అధికారంలో ఉన్న సమయంలో జిల్లా అభివృద్ధి పనులకు ఒక్క రూపాయి కూడా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. 2019లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రతి నియో జకవర్గానికి అభివృద్ధి పనుల కోసం లక్షల కోట్ల నిధులు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధి శరవేగంగా జగనన్న ప్రభుత్వంలో సాగాయన్నారు. ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. కడప-బెంగళూరు రైల్వే లైన్ ప్రాజెక్టు కల సాకారం చేస్తామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ సురేష్ బాబు, బిహెచ్ ఇలియాస్, పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డి

In The Court of The Junior Civil Judge, Tadipatri
O.S.No:541/2022
Between:
A.S.జరీనాబేగం మరియు ఇతరులు ...వాదులు
v/s
కాంచాని వెంకటశివారెడ్డి మరియు ఇతరులు ...ప్రతివాదులు
To:
D9:Shamshed Begam W/o Habibulla, R/D.No:1/716, Dwaraka Nagar, Kadapa Town & District
9వ ప్రతివాదికి నోటీసు
ఇందుమూలముగా తెలపడం ఏమనగా పై దావాలో వాదులు షెడ్యూలు దాఖలా ఆస్తియందు తమ వాటాను కోరుతు పై కోర్టు నందు బాగా పరిష్కారపు దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావా నీ హాజరు నిమిత్తం 30/04/2024 వ తేదిన వాయిదా ఉన్నది. అందువలన తెలపడం ఏమనగా పై తేదిన పై కోర్టు ఎదుట 10:30 గం॥లకు ఖుద్దున గానీ వకీలు ద్వారా గానీ హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనంతట నీ పరోక్షంలో తీర్మాణం జరుగునని తెలపడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
అప్పా క్రిష్ణయ్య, M.A., L.L.B,
అంబటి రాణీశ్వరి, M.A., M.L,
వాదితరుపు న్యాయవాదులు, తాడిపత్రి

IN THE COURT OF THE Prl., SENIOR CIVIL JUDGE : MADANAPALLE
O.P.No. 81 /2019
Sri Ramisetty Nagesh. ...Petitioner
Vs
Sri Ramisetty Hari Babu and others. ...Respondents
NOTICE TO RESPONDENT NO.4
R4.Sri Rupa Sathyananda S/o Venkatasubbaiah, Age 55 years, Hindu, Business, residing at D.No. 3-80-1-C, Sairam Street. N.G.Palle, Madanapalle town, Annamayya District.
Sir,
Please take notice that the above original petition is filed by the petitioner against you and others for seeking of relief inform pauperism. The above original petition is stands posted on 22. 04.2024 by 10.30 A.M. for appearance of you by way of substitute service of notices in the above court by person or through an advocate otherwise the above matter will be decided against you.
//By Order of the Court//
D.KRISHNA REDDY,
P.V.NARASIMHULU
Advocates
Madanapalle, Cell:9440582838.

మహారాజశ్రీ కమలాపురం జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 189/2022
షేక్ ముల్లా అర్షద్. ...వాది
Vs
గుటం మురళిక్రిష్ణ, మరియు వగైరాలు. ...ప్రతివాదులు
ఒకటవ ప్రతివాదికి దావా సమను
D.No.1. గుటం మురళి క్రిష్ణ, తండ్రి జి.సుబ్బరాయుడు, వయస్సు 41 సం॥లు, హిందు, వ్యాపారం, సాకిన్ డోర్ నెం.3-45, మాలెపాడు గ్రామం, యర్రగుంట్ల మండలం, కడప జిల్లా. ప్రస్తుతం సాకిన్ మంగపట్నం గ్రామం, కొండాపురం మండలం, కడప జిల్లా.
పై నెంబరు దావాను వాది, ప్రతివాదులైన మీ పైన స్పెసిఫిక్ పర్ఫార్మెన్స్ కోరుచు దాఖలు చేసియున్నాడు. అట్టి దావా యందు ఒకటవ ప్రతివాది అయిన నీవు హాజరు అగుటకు గాను వాయిదా 06.05.2024వ తేదీన ఉంటువున్నది. అట్టి దినం ఉదయం 10.30 గంటలకు పై రాజశ్రీ కోర్టువారి ఎదుట నీవు ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని హాజరయి ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెనని, లేనియెడల నీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
వాయిదా తేది: 06.05.2024
//కోర్టు వారి ఉత్తర్వు మేరకు//
వి.లాలుసాహెబ్ బి.ఎ.,బి.ఎల్.,
ఎన్.దాదాహయాత్ బి.ఎ.,బి.ఎల్.,
అడ్వకేట్స్,
ప్రొద్దుటూరు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ : 'బోడెం'

సమావేశంలో మాట్లాడుతున్న బోడెం రాజశేఖర్

ప్రజాశక్తి-మదనపల్లి

బిసి హక్కుల పోరాట సమితి అజెండాను ఏ పార్టీ ఆమోదిస్తే ఆ పార్టీకే తమ మద్దతు ఉంటుందని వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అన్నారు. శుక్రవారం స్థానిక అయోధ్య నగర్‌లో శ్రీరామ మండపం నందు బిసి హక్కుల పోరాట సమితి బిసిల ఆత్మీయ సమావేశం జరిగింది. అధ్యక్షులు బోడెం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి పెద్ద సంఖ్యలో బిసి లు హాజరై రాజశేఖర్ కు మద్దతు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిసిల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల అభివృద్ధి కి, పేదలకు అండగా నిలిచి రాజ్యాధికారం కోసం పోరాడుతున్న బోడెం రాజశేఖర్ కు అందరు మద్దతు తెలపాలని కోరారు. బిసి వర్గాల ప్రతినిధిగా శాసన సభ ఎన్నికల్లో పోటీ చేయడానికి ముందుకు వచ్చిన వ్యక్తిని ముందుకు నడిపిస్తే మనకు భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు అన్ని రాజకీయ పార్టీలు బిసిలను కేవలం ఓటు బ్యాంకు గానే వాడుకొని వారి అభివృద్ధిని విస్మరించాయిన్నారు. బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేరు చెప్పు కొని గద్దెను ఎక్కుతున్న పార్టీ లు బిసి ఓట్లు దండుకొని అధికారాని కి దూరంగా వుంచుతున్నారని ఆరోపించారు. మదనపల్లి నియోజకవర్గం లో బిసిలకు అవకాశం ఇవ్వమని అనేక సార్లు అడిగిన ఇవ్వక పోగా, తాము పెట్టిన ప్రతిపాదనలను ఆమోదం తెలిపిన వారి విజయానికి ఎంపి, ఎమ్మెల్యేల గెలుపుకు సహకారం అందిస్తామని చెప్పిన ఎవ్వరు స్పందించలేదన్నారు. బిసి ల ఓట్లు కోసం ఉచిత పథకాలను ఎరగా వేస్తూ వంచన కు గురి చేస్తున్నాయిని ఆరోపించారు. ఉచిత పథకాలు ఇచ్చే ముందు శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనగారిన వర్గాల పేరు చెప్పి అందలం ఎక్కే రాజకీయ పార్టీలకు బిసి లు 23 లక్షలు మంది వున్నారని, పార్లమెంట్ పరిధిలో 2.6 లక్షలు మంది వున్నారని వెల్లడించారు. పార్లమెంట్ పరిధిలో ఎవరు గెలవాలన్న రాజశేఖర్ మద్దతు ఉండాల్సిందేనని అన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు జాతకాలు తారు మారు చేసే శక్తి తన వద్ద ఉందన్నారు. బహిరంగ చర్చకు సిద్ధమని వెల్లడించారు. తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు కూడా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు నాగినేని గోవిందు, రామలింగయ్య, కొత్తూరు చిన రెడ్డి, పారేసి రాజగోపాల్, వెంకటేష్ యాదవ్, శేఖర్ నాయుడు, సతీష్, బండి రామచంద్ర, రమణ, ఖాదర్ వలీ, ఖరమత్ బాషా, రామకృష్ణస్వామి, మేకల లక్ష్మీనారాయణ, పారేశి ప్రసాద్, పిల్లిఅశోక్, నగేష్, మేకల రాజ కుమార్, మనోహర్, అమనుల్లా, వెంకటేష్, చంద్ర, శ్రీనివాసులు, మోహన్ పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-మదనపల్లి

కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న నిమ్మనపల్లి రోడ్డు అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ ను సస్పెండ్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మెడికల్ ఆఫీసర్ వేధింపులకు నిరసనగా శుక్రవారం యుపిహెచ్‌సి ముందు ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆశా కార్యకర్త నమస్కారం పెట్టలేదనే కక్షతో అక్రమ పద్ధతుల్లో మెమో జారీ చేయడమే కాకుండా, మెమో చేతికి ఇవ్వకుండా, వాట్సప్ గ్రూపులో పెట్టి ఆశాలను భయభ్రాంతులకు గురి చేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆశాలతో మెడికల్ ఆఫీసర్ కు సంబంధం లేదని అయినా చెప్పు చేతుల్లో పెట్టుకోవాలని, తాను చెప్పింది వేదంగా ఆశాలు ఉండాలని అందుకే మెమోలు జారీ చేసిందని, అంతటితో ఆగకుండా ఆశాను సరెండర్ చేయాలంటూ ఎఎన్ఎం ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ఆశాలపై వేధింపులు ఉండకుండా చూడాలన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాలను పట్టించుకోకుండా నియంతలాగా వ్యవహరిస్తున్న నిమ్మనపల్లి రోడ్డు యు.పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు, ఆశా కార్యకర్తలు

ప్రభుత్వాసుపత్రిలో అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వేసవి కాలం ఎండ వేడిమికి అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాల్మీకిపురం ఇన్‌ఛార్జ్ అగ్నిమాపక అధికారి మస్తాన్ అన్నారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కలిగిస్తూ అగ్నిమాపక శాఖ అప్రమత్తం చేస్తూ.. వారం రోజు పాటు అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా పలు అపార్టుమెంట్లు, కళాశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి, పెట్రోల్ బంక్, పాఠశాలల్లో అగ్నిమాపక సిబ్బంది ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా ఆకస్మాత్తుగా అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకునేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. భారీ అగ్ని ప్రమాదాల తీవ్రతను తగ్గించి ఆస్తులను, ప్రాణాలను కాపాడేందుకు మాక్‌డ్రిల్ నిర్వహించి ప్రజలను అగ్నిమాపక శాఖ అప్రమత్తం చేస్తుందని మస్తాన్ తెలిపారు.

అగ్నిప్రమాదం సంభవిస్తే 101కి సమాచారం ఇవ్వాలి

ఎక్కడైనా అగ్నిప్రమాదం సంభవిస్తే 101కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఇన్‌ఛార్జ్ అగ్నిమాపక అధికారి మస్తాన్ తెలిపారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాల నివారణపై పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్, పెట్రోల్ బంక్‌లు, భవన సముదాయాలు, రద్దీ ప్రదేశాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఆరోగ్య సురక్షతో అందరికీ ఆరోగ్యం

ప్రజాశక్తి-పీలేరు

ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని అందరూ ఆరోగ్యంగా ఉండాలని డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ అన్నారు. శుక్రవారం తలుపుల పి.హెచ్.సి పరిధిలోని కావలిపల్లి మోడల్ స్కూల్లో డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యములో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నపాటి ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 414 మందికి చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వారిలో ఇద్దరిని మాత్రం మెరుగైన వైద్య చికిత్స కోసం వేర్వేరు ఆసుపత్రులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో సాధారణ వ్యాధులకు డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, చిన్నపిల్లల వ్యాధి నిపుణులు డాక్టర్ శివయ్య, ఎముకలు కీళ్ల వ్యాధి నిపుణులు డాక్టర్ సోమశేఖర్ రెడ్డి, కంటి వ్యాధులకు రమేష్ బాబు ఆరోగ్య సేవలు అందించారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీనివాసులు, కృష్ణయ్య, కుసుమ, ఎఎన్ఎంలు, సిహెచ్‌ఓలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం : 'మలిశెట్టి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేటలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో మలిశెట్టి ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి, జనసేన, బిజెపి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజంపేట టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మలిశెట్టి వెంకటరమణ ఆయనకు బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మలిశెట్టి మాట్లాడుతూ జనసేనాని ఆదేశాలే శిరోధార్యమని పేర్కొన్నారు. టిడిపి, బిజెపి, జనసేన నాయకుల సమన్వయంతో కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. సుగవాసి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో తిష్ట వేసుకుని కూర్చుని ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని, తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గీతాంజలి కళాశాల అధినేత రమణ, రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, లీగల్ సెల్ అధ్యక్షులు కత్తి సుబ్బరాయుడు, నాయకులు భాస్కర్ పంతులు, లక్ష్మీనారాయణ, మణి, జయరామయ్య, గోపి, చౌడయ్య, ఆచారి, గోపాల్, శిరీష, సుగుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల కోలాటం

సింహ వాహనంపై శ్రీసీతారాముడి అభయం

ప్రజాశక్తి -ఒంటిమిట్ట

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం రాత్రి శ్రీ సీతారామలక్ష్మణులు సింహ వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 గంటల నుండి ఊరేగింపు వైభవంగా జరిగింది. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారి దశావతారాల్లో నాలుగవది నరసింహ అవతారం కావడం సింహం గొప్పదనాన్ని తెలియజేస్తోంది. యోగశాస్త్రంలో సింహం బలానికి(వహనశక్తి), వేగానికి(శీఘ్రగమన శక్తి) ఆదర్శంగా భావిస్తారు. భక్తుడు సింహబలం అంతటి భక్తిబలం కలిగినప్పుడు భగవంతుడు అనుగ్రహిస్తాడు అని వాహనసేవలో అంతరార్థం. ఉదయం 8 గంటల నుండి స్వామివారి ఊరేగింపు వైభవంగా జరిగింది. పురాణాల ప్రకారం జలప్రళయం సంభవించినపుడు శ్రీమహావిష్ణువు మర్రి ఆకుపై తేలియాడుతూ చిన్న శిశువుగా దర్శనమిస్తారు. కుడికాలి బొటనవేలిని నోటిలో పెట్టుకుని ఆస్వాదిస్తుంటారు. ఈ ఘట్టాన్ని గుర్తుచేస్తూ శ్రీమహావిష్ణువు అవతారమైన శ్రీరాముడు భక్తులకు కనువిందు చేశారు. భక్తుల కష్టాలను కడతేర్చేందుకు ఎప్పుడూ ముందుంటానని స్వామివారు ఈ అలంకారం ద్వారా తెలియజేస్తున్నారు. వటపత్రశాయి మహిమను అన్నమయ్య తన సంకీర్తనల్లో చక్కగా వర్ణించారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు. రాత్రి శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీరాముడు సింహవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 7 గంటలకు వాహనసేవ ప్రారంభమై రాత్రి 9 గంటల వరకు వాహనసేవ నిర్వహించారు.

ఆకర్షణగా టిటిడి పుస్తక విక్రయశాల

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టిటిడి ఆలయాల విశేషాలు, చరిత్రను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వైభవాన్ని చారిత్రక, పౌరాణిక ప్రాశస్త్యాన్ని తెలిపే ఫ్లెక్సీలు భక్తులకు కనువిందు చేస్తున్నాయి. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశవ్యాప్తంగా ఉన్న 70 టిటిడి ఆలయాల చరిత్ర, ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు భక్తి భావాన్ని పెంచుతున్నాయి. ఒంటిమిట్ట ఆలయ చరిత్ర, శిల్పకళ, వాహనసేవలు తదితర అంశాలకు సంబంధించి ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్‌ను అధిక సంఖ్యలో విచ్చేస్తున్న భక్తులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.

రాములోరి కల్యాణానికి తిరుమల లడ్డూలు సిద్ధం

ఒంటిమిట్ట శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు అందించేందుకు తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలు సిద్ధమయ్యాయి. తిరుమలలోని శ్రీవారి సేవా సదన్-1లో శ్రీవారి సేవకుల సహకారంతో మినీ (25 గ్రాముల) లడ్డూల ప్యాకింగ్‌ను శుక్రవారం నిర్వహించారు. డెప్యూటీ ఇఒ (జనరల్) శివప్రసాద్, పోటు ఎఇఒ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాదాపు 250 మంది మహిళా, పురుష శ్రీవారి సేవకులు 1.20 లక్షల లడ్డూలను 60 వేల జిప్‌లాక్ ప్యాకెట్లలో ఒక్కో ప్యాక్‌లో రెండు లడ్డూలు ఉంచారు. ఒంటిమిట్టలో జరుగుతున్న శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 22వ తేదీ సాయంత్రం 6:30 నుంచి 8:30 గంటల మధ్య అత్యంత వైభవంగా జరిగే రాష్ట్ర పండుగ శ్రీ సీతా రాముల కల్యాణంలో పాల్గొనే భక్తులకు ఈ లడ్డూలను ప్రసాదంగా అందజేయనున్నారు.

నాణ్యతా ప్రమాణాలు తప్పక పాటించాలి

- మున్సిపల్ కమిషనర్ వాసుబాబు

- ప్రజాశక్తి వార్తకు స్పందన


ఆర్.ఓ.సి.నెం.505/ఇ1/2022 తేది:16.04.2024.

నోటీసు

విషయము:- ఇంజినీరింగ్ విభాగము - రాయచోటి పురపాలక సంఘం - పురపాలక సంఘ పరిధిలో వున్న అన్ని ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ల నిర్వహణ మరియు మంచినీటి విక్రయధరలు నియంత్రణకు సంబంధించి జిల్లా ఆహార భద్రత అధికారి మరియు మున్సిపల్ అధికారులు నిర్వహించు సమావేశమునకు ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ల యజమానులు అందరూ తేది:19.04.2024న హాజరు అగుట - నోటీసు జారీ చేయుట - గురించి.

సూచిక:- 1) ప్రజాశక్తి దినపత్రిక నందు ప్రచురింపబడిన "విచ్చలవిడిగా నీటి వ్యాపారం" అనే శీర్షిక తేది:02.04.2024.
2) గౌరవ జిల్లా కలెక్టరు, అన్నమయ్య జిల్లా వారి ఆదేశాలు తేది:03.04.2024.

- - -

రాయచోటి పట్టణంలో అనధికారికంగా ఎటువంటి అనుమతులు లేకుండా, నిర్దేశిత ప్రమాణాలు పాటించకుండా ప్రజారోగ్యానికి ఇబ్బంది కలిగే విధముగా, అధిక సంఖ్యలో ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ల ఏర్పాటు చేస్తున్నారు మరియు ధరల నియంత్రణ లేకుండా, అనుమతులు లేకుండా లోడ్ స్వీకరణను వినియోగిస్తూ యథేచ్ఛగా నీటి వ్యాపారం చేయుచున్నారు. సదరు విషయమై అవగాహన కొరకు, తేది:19.04.2024న అనగా శుక్రవారమున ఉ॥11.00 గం॥లకు రాయచోటి మున్సిపల్ కార్యాలయము నందు జిల్లా ఆహార భద్రత అధికారి మరియు మున్సిపల్ కమీషనర్, రాయచోటి వారు సంయుక్తంగా నిర్వహించుచున్న అవగాహన సదస్సుకు రాయచోటి పట్టణ పరిధిలోని అందరూ ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ల యజమానులు వారు తప్పక హాజరుకావలసినదిగా తెలియజేయడమైనది.

పై తెలిపిన సమావేశమునకు హాజరు కాని యెడల ప్రజారోగ్య మరియు ఆహార భద్రత యాక్టులననుసరించి చర్యలు తీసుకొనబడునని హెచ్చరించడమైనది.

ఈ నోటీసును వార్డు సచివాలయ మౌలిక వసతుల కార్యదర్శిల వారు మీమీ పరిధిలోని అందరూ ఆర్ఓ ప్లాంట్ యజమానులకు తప్పక అందజేయాలని ఆదేశించడమైనది.

కమీషనర్

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వాసుబాబు, ఆర్ఒ ప్లాంట్ల యజమానులకు ఇచ్చిన నోటీసు

ప్రజాశక్తి-రాయచోటిటౌన్

పట్టణంలోని ఆర్ఒ ప్లాంట్ నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు తప్పక పాటించాలని మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, జిల్లా ఆహార భద్రతా అధికారి డాక్టర్ షమీమ్‌బాషా ప్లాంట్ యజమానులకు సూచించారు. ఈ నెల 2వ తేదీన ప్రజాశక్తిలో 'విచ్చలవిడిగా నీటి వ్యాపారం' అనే శీర్షికతో వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. శుక్రవారం పురపారిపాలన శాఖ ఉన్నతాధికారులు, కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ శాఖ అండ్ ఫుడ్ సెఫ్టీ అధికారులు సంయుక్తంగా మున్సిపల్ కార్యాల యంలో ఆర్ఓ ప్లాంట్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెలా తప్పనిసరిగా అర్ఒ ప్లాంట్ యజమానులు ప్రభుత్వ ల్యాబోరేటరీలో నీటి శాంపిల్ పరీక్షలు నిర్వహించి రిపోర్ట్ తీసుకో వాలని సూచించారు. టిడిఎస్ ద్వారా నీటి పిహెచ్ లెక్కగడ తామని తెలి పారు. రేపటి నుంచి పట్టణంలోని అన్ని అర్ఒ ప్లాంట్ల నీటి శాంపిల్‌ను సేకరించి తిరు పతిలోని ల్యాబ్‌లకు పరీక్షల నిమిత్తం పంపనున్నట్లు తెలిపారు. రిపోర్ట్‌ల ఆధారంగా చర్యలు తప్ప వని హెచ్చరించారు. ప్లాంట్లు పరిశుభ్రమైన వాతావ రణంలో, అన్ని అనుమతులతో నిర్వహిం చుకోవాలని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తప్పవని, సీజ్ చేయ డానికి వెనకాడబోమని హెచ్చరించారు. సమ వేశంలో మున్సిపల్ డిఇ సుధాకర్ నాయక్, ఎఇ కృష్ణారెడ్డి, ఆర్ఐ మల్లి కార్జున, ఆహార భద్రతా సిబ్బంది సీతారా మయ్య, వార్డు ఇంజినీరింగ్ కార్యదర్శులు, అర్ఒ ప్లాంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

అభ్యర్థుల వ్యయం రూ.40 లక్షలకు మించరాదు

- ఎన్నికల వ్యయ పరిశీలకులు

సమావేశంలో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకులు

ప్రజాశక్తి-రాయచోటి

అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థుల వ్యయం రూ.40 లక్షలు, లోక్‌సభ ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థుల వ్యయం రూ. 95 లక్షలకు మించరాదని ఎన్నికల వ్యయ పరిశీలకులు రవీందర్ కుమార్ (ఐఆర్ఎస్), ఎస్.జి.మూన్, (ఐఆర్ఎస్), వైభవ్ శుక్ల (ఐఎఎస్) తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు - 2024కు సంబంధించి భారత ఎన్నికల సంఘంచే జిల్లాకు నియమితులైన వ్యయ పరిశీలకులు శుక్రవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో అన్నమయ్య జిల్లా ఎన్నికల వ్యయ పర్యవేక్షణ కమిటీ, ఎంసిఎంసి కమిటీ, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి కమిటీలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ జిల్లాలో అసెంబ్లీచ లోక్ సభ స్థానాలకు పోటీ చేయబోయే అభ్యర్థుల వ్యయాన్ని ప్రతిరోజు పరిశీలించి రోజువారి నివేదికను వారికి పంపాలన్నారు. అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గర నుంచే అతని ఖాతాల్లో ఖర్చు నమోదు చేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించాలని సూచించారు. మేలో మరో మూడుసార్లు వ్యయ పరిశీలకులు వ్యయ పర్యవేక్షణ కమిటీతో సమావేశం అవుతారని, ఎన్నికలలో పోటీ చేయబోయే అభ్యర్థుల వ్యయానికి సంబంధించిన రిజిస్టర్లను తనిఖీ చేస్తారని పేర్కొన్నారు. సమావేశంలో సబ్ డిఎఫ్ఒ శుభం, ఒక పార్లమెంటు, 6 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన వ్యయ కమిటీ సభ్యులు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా అలీఖాన్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా పఠాన్ అంజాద్ అలీఖాన్‌ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అలీఖాన్ మాట్లాడుతూ తనపై విశ్వాసంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించినందుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడు, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్, రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు, సిఎంఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షులు పోలి శివకుమార్ లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

అశ్వవాహనంపై ఊరేగుతున్న శ్రీరామచంద్రుడు

అశ్వవాహనంపై శ్రీరామచంద్రుడి పార్వేట

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వాల్మీకిక్షేత్రంలోని శ్రీ పట్టాభి రాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు శుక్రవారం రాత్రి 8గంటలకు స్వామివారు అశ్వ వాహనంపై పార్వేటకు బయల్దేరారు. ఉదయం సుప్రభాతసేవ, మూలవర్లకు అభి షేకం, తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, తిరుచ్చిలో స్వామివారి అలంకరణ, తిరుచ్చి ఉత్సవం, స్నపన తిరుమంజనం సేవలు వేడుకగా జరిగాయి. సాయంత్రం ఊంజల్ మండపంలో ఊంజల్ సేవ నిర్వ హించారు. అనంతరం వాహన మండపంలో స్వామివారిని విల్లంబులు ధరింపజేసి పార్వేటకు సిద్ధం చేశారు. అశ్వవాహనంపై విల్లంబులతో భక్తులకు శ్రీరామచంద్రుడిగా దర్శనమిచ్చారు. పార్వేట మండపంలో ఆలయ అర్చకులు సాలి గ్రామ శ్రీనివాసాచార్యులు రాములవారి పార్వేట ఉత్సవం గురించి కథారూపంలో భక్తులకు వివ రించారు. వేట అనంతరం స్వామివారు తిరు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షిం చారు. కార్యక్రమంలో ఆలయ అధికారి క్రిష్ణ మూర్తి, సిబ్బంది నాగరాజ పాల్గొన్నారు.

'రాజంపేట జిల్లా కేంద్రానికి కృషి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 22వ తేదీన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయడానికి నామినేషన్ వేస్తు న్నట్లు పిసిసి అధికార ప్రతినిధి పూల భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన శక్తి సామ ర్థ్యాలు గుర్తించి చివరి క్షణంలో ఆయన తనను ఇండియా వేదిక అభ్యర్థిగా ప్రకటిస్తారన్న ఆశతో నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. రాజంపేట వాసిగా నియోజకవర్గంలో ఉన్న అన్ని సమస్యలపై తనకు పట్టు ఉందని, నియోజకవర్గ ప్రజలు తనను ఆదరిస్తే రాజంపేటకు జిల్లా కేంద్రాన్ని తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు వైద్య కళాశాల ఇతర ప్రాంతాలకు తరలివెళితే స్థానిక నాయకులు చూస్తూ మిన్నకుండిపోయారని ఆవేదన చెందారు. అన్నమయ్య నిర్వాసితులకు న్యాయం అందించలేకపోతున్నారన్నారు. సామాన్యుడైన తనను ఆదరించి అసెంబ్లీకి పంపిస్తే సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేశారు.

మదనపల్లెకు నామినేషన్ వేస్తున్న షాజహాన్‌బాషా

కోడూరు అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న దేవి

కోడూరు అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న శ్రీధర్

మైదుకూరు రఘురామిరెడ్డి తరపున నామినేషన్ వేస్తున్న కుమారుడు నాగిరెడ్డి

తంబళ్లపల్లె అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న దాసరిపల్లె

కడప అసెంబ్లీకి నామినేషన్ వేస్తున్న సలావుద్దీన్

రెండో రోజూ కోలాహలంగా నామినేషన్లు

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలో రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కోలాహలంగా సాగింది. కడప పార్లమెంట్‌కు రెండు, అసెంబ్లీ స్థానాలకు 12, రాజంపేట పార్లమెంట్‌కు మూడు, అసెంబ్లీ స్థానాలకు 11 నామినేషన్లు దాఖలయ్యాయి. బద్వేలు, పులివెందుల, కమలాపురం, రాజంపేట అసెంబ్లీలకు నామినేషన్లు దాఖలు కాలేదు.

- ప్రజాశక్తి యంత్రాంగం